

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



5వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 27, నవంబర్ 2024 16 పేజీలు



## నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోళ్లు..

- సన్నాలకు బోనస్ అందిస్తున్నందున దొడ్డు ధాన్యం అందులో కలవకుండా జాగ్రత్తలు పాటించాలి
- సకాలంలో బియ్యం సరఫరా చేయని మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

16వ పేజీలో...



# పూర్తి చేయాలి

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

ఖమ్మం బ్యూరో నవంబర్ 26, ప్రభాతవార్త : ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



- గజ గజ వణుకుతున్న జనం
- తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- తగ్గిన విద్యుత్తు వాడకం
- మూలనపడ్డ కూలర్లు, ఏసీలు
- షట్టర్లు, మంకీ క్యాప్‌లకు పెరిగిన డిమాండ్

# చలి పంజా

కొత్తగూడెం, ప్రభాతవార్త : చలి పంజా విసురుతుంది. నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు కూడా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు గజ్జున వణుకుతున్నారు. కూలర్లు, ఏసీలు మూలనపడ్డాయి. తిరిగి వేసవికాలంలోనే వాటిని ఉపయోగించనున్నారు. విద్యుత్తు వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా వేసుకొని పరిస్థితి. బిర్రుగా రెండు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలి నుండి తట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మందపు బ్లాంకెట్ కొనుగోలు చేసుకుంటున్నారు. చలి నుండి తట్టుకునేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నారు.

2వ పేజీలో...






# నా భార్య స్ఫూర్తితో ఐఏఎస్ సాధించాను

- విద్యార్థులు ఉన్నత లక్షాలకు చేరుకోవాలి : కలెక్టర్ ముజ్జమిల్ ఖాన్
- తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను
- పోటీ ప్రపంచంలో ఎవరి తక్కువ కాకుండా విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి
- విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

16 లో..

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి

9వ పేజీలో...

# చలి పంజా

**(మొదటి పేజీ తరువాయి..)**

రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. అర్ధరాత్రి సమయంలో చల్లటి గాలులు వేస్తున్నాయి. పగటి సమయంలో కూడా చల్లటి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి ప్రభావానికి ప్రజలు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాత్రి 7 దాటిందంటే చలి తీవ్రత పెరుగుతుంది. కార్లు తదితర వాహనాల్లో రాత్రి వేళల్లో ఏసీ కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మునుముందు మరింత ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది జనం దగ్గు, జలుబు బారిన పడుతున్నారు. పలువురు జ్వరాలకు గురవుతున్నారు. ఆరోగ్యంపై చలి పంజా ప్రభావం చూపుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనం చలికి వణికి పోతున్నారు. ముఖ్యంగా ఈ చలికి వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. రెండు సంవత్సరాల లోపు పిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎంత జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం లేవగానే దుప్పటి తీస్తే చలి కొరికేస్తుంది. ఎంతోమంది చలిమంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్, వచ్చే జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. జ్వరాలు, దగ్గు, జలుబుతో ఎంతోమంది ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. చలి వాతావరణంలో పిల్లలపై ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు అంటున్నారు. హైపో తెర్మియా అంటే శరీరము చల్లబడడంతో సమస్యలు వస్తాయంటున్నారు. అందుకే పిల్లలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో పిల్లల్లో ఆకలి సైతం మందగిస్తుంది. ఈ క్రమంలో పిల్లలు మరింత నీరసపడిపోతారు. వారి చర్మం కూడా ఎండిపోతుంది. దురద పెరుగుతుంది. పెదాలు పగిలి మంటతో బాధపడతారు. అంతేకాకుండా ఆస్తమా ఉన్నవారు చలి బారిన పడితే మరింత ఎక్కువవుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కూడా దాడి చేసే ప్రమాదము పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు. గోరువెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. చలిగాలి చెవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. వెచ్చని దుస్తులు ధరించి చలి బారి నుండి బయటపడాలంటున్నారు. జిల్లాలో చలి తీవ్రతకు తట్టుకునేందుకు డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ఇళ్లకు పరిమితం కావడం మంచిది అంటున్నారు. చలికాలంలో ఉదయం ఎనిమిది గంటలకు ముందు, సాయంత్రం 6 గంటల తర్వాత పిల్లలను బయట తిప్పవద్దన్నారు. ఇంట్లో పెద్ద వాళ్లకు దగ్గు జలుబు ఉంటే చిన్న పిల్లలకు దూరంగా ఉండాలి. లేకపోతే మాస్కు ధరించాలి. దగ్గు జలుబుతో పాటు జ్వరం వస్తే పిల్లల డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఆస్తమా ఉన్న పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలి. కూల్ డ్రింక్స్, స్వీట్స్, ఐస్ క్రీములు తినకూడదు. ఈనెల 16 నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే జనం జంకుతున్నారు. చలిగా లు లు కూడా వీస్తుండడంతో ప్రజలకు ఏమి పాలు పోవడం లేదు. చలికాలం నుండి గట్టెక్కేందుకు అన్ని రకాల చర్యలను, జాగ్రత్తలను తీసుకుంటున్నారు. ప్రయాణాలు కూడా తగ్గించుకుంటున్నారు. ఉదయం 8 గంటల తర్వాత ప్రయాణాలు ప్రారంభించి సాయంత్రం ఆరులోపు ఇంటి ముఖం పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది.

## గ్రంధాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మంగళవారం పట్టణంలోని గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకుడు ఎస్కే జానీ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకుడు బిర్రు సుధాకర్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రకాష్, సురేంద్ర, వాసవి, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో పీఠిక పఠనం నిర్వహించారు. బార్ అసోసియేషన్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం అవతరించి 75 సంవత్సరాలైన సందర్భంగా మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ రూపొందనకు కృషి చేసిన ఇతర గొప్ప నేతల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా దేశ ప్రగతిని ఉజ్జ్వలంగా గౌరవించుదామని, భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి పౌరుడికి తమ హక్కులు మరియు బాధ్యతలను గుర్తుచేస్తూ దేశ సమగ్రతను మరియు సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని మనమంతా ముందుకి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ఎం. వి. రమ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయ వాదులు కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను బతికించాలి

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 26 ప్రభాత వార్త**

నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలని ఆర్టికల్చర్ అధికారి రాధిక మున్సిపల్ ట్యాంకర్ డ్రైవర్లతో అన్నారు. కమిషనర్ ఆదేశాలనుసారం హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక మంగళవారం వాటర్ ట్యాంకర్ డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి డివైడర్లో ప్రతి మొక్కకు నీరు అందించే లాగా రోడ్డు పక్కన ప్రతి మొక్కకు నీరు అందేలాగా చూడాలని ఆమె అన్నారు.హార్టికల్చర్ ఆఫీసర్ ఒక ప్రణాళిక సిద్ధం చేసి డ్రైవర్ లందరూ ఆ ప్రణాళిక ప్రకారం రోజువారి పనిని చేయాల్సిందిగా ఆదేశించారు, అలా చేయని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు,

## అదనపు డీసీపీగా వెంకట్రావు



**క్రైమ్ ఖమ్మం నవంబర్ 26 ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా అదనపు డీసీపీగా (లా అండ్ ఆర్డర్) గంటా వెంకట్రావు నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ మంగళవారం రాత్రి జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## పర్ణశాలలో సెల్‌ఫోన్‌లు భద్రపరుచుటకు వేలంపాటలు ఖరారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం వద్ద భక్తుల సెల్‌ఫోన్‌లను భద్రపరుచుటకు భద్రాచలం దేవస్థాన ఈవో రమాదేవి సమావేశంలో మంగళవారం వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటలో 14 మంది పాల్గొనగా, మొసలి గోవింద్ అనే వ్యక్తి రూ.6,35వేలకు హెచ్చుపాటదారుడిగా నిలిచి వేలంపాటను దక్కించుకున్నాడు. గత సంవత్సరం సెల్‌ఫోన్ భద్రపరుచుటకు రూ.3,80వేలు హెచ్చుపాటదారుడు కాగా ... ఈ సంవత్సరం ఆ వేలంపాట అదనంగా వెళ్ళడం గమనార్హం. భద్రాచలం దేవస్థానం ఏఈవో భవాని రామకృష్ణ, పలువురు దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు బుక్‌లెట్స్ అందజేసిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన బాలబాలికలకు ఉద్దీపకం బుక్లెట్స్ ద్వారా పునాది నుండే విద్యాభ్యాసం మెరుగుపడే విధంగా మూడు రకాల బుక్లెట్స్ సిద్ధం అన్ని పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ బుక్లెట్లోని అంశాల ద్వారా బాలబాలికలు సులభంగా అర్థం చేసుకొనే విధంగా విద్యాపరంగా వారి యొక్క మేధాశక్తిని పెంపొందించుకుంటారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం బుక్ లైట్‌లను పిల్లల చేత దాంట్లోని అంశాలను వారిచేత చదివించి దానికి సంబంధించిన అర్థాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఉద్దీపకం బుక్లెట్స్ తెలుగు, ఇంగ్లీష్, గణితం సంబంధించిన తేలికైన పదాలతో రూపొందించడం జరిగిందని ఈ బుక్లెట్స్ ద్వారా బాలబాలికల యొక్క మేధాశక్తిని వారిలో ఉన్న నైపుణ్యాలను తెలుసుకోవడమే కాక చదువు పట్ల వారు మక్కువ కలిగేలా చేయవచ్చని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలోని బాలబాలికలకు ఉద్దీపన పుస్తకాలు అందించారు.

## కోతుల బెడద నుంచి రక్షించండి

*సారపాక, ప్రభాతవార్త :*



కోతులు బెడద నుండి తమను రక్షించాలని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఓ వీధి వాసులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి మహేష్ కు వినతిపత్రం అందజేశారు. కోతుల వలన విద్యార్థులు పాఠశాలకు పంపించాలన్న భయాందోళన కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి నుంచి బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉందని కోతులు నుండి తమను రక్షించాలని కార్యదర్శిను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయం వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు చర్ల రోడ్ లోని క్రాంతి విద్యాలయం వద్ద ఓ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన సందర్భంగా అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావుకు క్రాంతి విద్యాలయం విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం వెనకడుగు వేసేది లేదన్నారు. భద్రాచల పట్టణంలోని ప్రతి సందు సీసీ రోడ్ల అయ్యేలా కృషి చేస్తామన్నారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత మాట్లాడుతూ రోడ్డుకు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రాంతి ఆయనకు క్రాంతి విద్యాలయం యాజమాన్యం శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డి ఇ, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్ అరికెల తిరుపతిరావు భీమవరపు వెంకట్ రెడ్డి, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని, మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాధమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుని చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం



అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు పోలీసు అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి, మల్లయ్య స్వామీ, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ మరియు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైం, ఎ - ప్రభాతవార్త:*

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలిపెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. నెలవారీ నేర సమీక్ష సమావేశం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో ఖ్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ఖి ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన





చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

------

# రాజ్యాంగ దినోత్సవం ఒక జాతీయ పండుగ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

*కొత్తగూడెం లీగల్, ప్రభాతవార్త:*

రాజ్యాంగం 75 సంవత్సరాల క్రితం నవంబర్ 26న ఆమోదింపబడిందని రాజ్యాంగ దినోత్సవం మనకు కేవలం ఒక పండుగ కాదని దేశంలోని ప్రతి పౌరుడు, హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండే రోజు అని జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. నేషనల్ లాడే,/రాజ్యాంగ దినోత్సవం/ సంవిధాన్ దివాస్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముఖ్యఅతిథిగా మంగళవారం పాల్గొని రాజ్యాంగ పీఠికను అందరిచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ప్రసంగిస్తూ... రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య




సాంప్రదాయాలకు, సామాజిక న్యాయానికి, సమాజం సమానత్వానికి, స్వేచ్ఛకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విస్తృతమైన రాజ్యాంగం దానిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ రచన కమిటీ తయారు చేసిందని మన దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థను అందించడంలో కీలకపాత్ర పోషించిందని



అన్నారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదుల కు రాజ్యాంగంపై వకృత పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, కే సాయిశ్రీ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు సాదిక్ పాషా ఎస్ ప్రవీణ్ కుమార్ ధూళిపాళ్ల రవికుమార్, పిపీలు పివిడి లక్ష్మీ, విశ్వశాంతి, లావణ్య, వెలగల నాగిరెడ్డి, సీనియర్ జూనియర్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అదానీ కోసమే పనిచేస్తున్న ప్రధాని మోడీ



*ఎర్రుపాలెం, నవంబర్ 26, ప్రభాతవార్త:*

దేశ ప్రధాని నరేంద్రమోడీకి పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీల మధ్య కొనసాగుతున్న స్నేహ సంబంధాలు భారతదేశ చరిత్రలో ప్రధానికి పారిశ్రామికవేత్తకు గల సంబంధాలు ఇంతలా పెనవేసుకోవడం ఎన్నడూ జరుగలేదని, అదానీకి ఆస్తులు కట్టబెట్టడం కోసమే మోడీ పనిచేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు. మంగళవారం ఎర్రుపాలెం రింగ్‌సెంటర్‌లో ధర్నా నిర్వహించి అనంతరం అదానీ ముడుపుల వ్యవహారంపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించే ఈడీ, సీబీఐలు అదానీపై వచ్చిన ఆరోపణలను పట్టించుకోకుండా ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. అదానీ గ్రూపు సంస్థలు అనైతిక పద్దతులకు పాల్పడుతుందని అమెరికా కోర్టు ఆదేశించిందన్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో స్నేహసంబంధాలు ఉన్నాయని ఆనాడు అదానీకి పెద్దగా ఆస్తులు ఏమీ లేవని, ఈనాడు భారతదేశ సంపన్నుల్లో ఒకడిగా నిలిచారని దుయ్యబట్టారు. ముడుపుల వ్యవహారంపై పార్లమెంట్‌లో ప్రతి పక్షాలు పట్టుబడుతున్నాయని గుర్తుచేశారు. అదానీ ముడుపుల వ్యవహారంపై దేశంలో రచ్చ జరుగుతున్నా మోడీ నోరు విప్పకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను అదానీ గ్రూపులకు కట్టపెట్టడం కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. ముడుపుల వ్యవహారంపై అదానీని అరెస్టు చేసి ఆగ్రూపు సంస్థలు చేసిన అవకతవకలపైన, అవినీతిపైన దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, నాయకులు గామాసు జోగయ్య, సగ్గుర్తి సంజీవరావు, షేక్.లాలా, బేతి శ్రీనివాసరావు, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్.నాగూల్‌మీరా, దూదిగం బసవయ్య, షేక్.కరీం, సుబ్బారెడ్డి, సుబాని, నక్కా పుల్లారావు పాల్గొన్నారు.

## వనసేవకులకు సన్మానం



*ఎర్రుపాలెం, నవంబర్ 26, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గట్లగౌరారం గ్రామపంచాయతీలో మంగళవారం నర్సరీలో వందరోజులు పని దినాలు పూర్తిచేసుకున్న వనసేవకులు బండ్ల ఆత్మప్రసాద్, రాణిలను శాలువాతో గ్రామస్థులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీ, ఫీల్డ్ అసిస్టెంట్ మార్తమ్మ, పి.రాంబాబు, వెర్రా నాగేశ్వరరావు, బి.కృష్ణ, గంగాధర్‌రావు, వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు ఝాన్సీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 1962 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సంచార వైద్య సేవలు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

1962 పశు సంచార వైద్య సేవలు మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 100 వాహనాలు పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున నడిపిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు కొన్ని వేల మూగజీవాల ప్రాణాలు కాపాడగలిగారు కానీ గత కొన్ని నెలలుగా సిబ్బందికి జీతాలు లేక కుటుంబ పోషణకు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే 1962 సేవలకు గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు విడుదల కాలేదంటున్న యాజమాన్యం. ప్రభుత్వం నుంచి అందవలసిన నిధులు 15 నెలలుగా జాప్యం జరగటం వల్ల యాజమాన్యం జీతాలు సరైన సమయంలో ఇవ్వలేకపోతున్నారు యాజమాన్యమే తమ సొంత ఖర్చులతో సిబ్బందికి జీతభత్యాలు చెల్లిస్తున్నారు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరగా విడుదల చేయాలని సిబ్బంది ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు




# రూ.5 లక్షల సిసి రోడ్డు పనులకు భూమిపూజ

**-కొబ్బరికాయ కొట్టిన ఎంఎల్ఎ, రావులపల్లి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

రూ.5 లక్షల విలువ చేసే సిసి రోడ్డు, సైడ్ డ్రైన్ పనులకు ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు భూమి పూజ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల సిపిఐ ఆఫీస్ రోడ్డు సిసి రోడ్డు పనులకు గానూ మంగళవారం ఆయన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్‌తో కలిసి కొబ్బరి కాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గాభివృద్ధిలో భాగంగా పట్టణంతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించగా అంగీకరించినట్లు తెలిపారు. ఏజెన్సీ ముఖ ద్వారమైన భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసే సిసి రోడ్డు, డ్రైన్ పనులు



త్వరితగతిన ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీర్లకు సూచించారు. ఇదే కాకుండా ఇంకా ఇటువైపు మిగిలున్న సుమారు 20 మీటర్లలో కూడా ఈ పనులతో పాటే పూర్తి చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని, రాబోయో రోజుల్లో భద్రాచలం పట్టణం సుందర పట్టణంగా మారనుందని, ఇప్పటికే మాడ వీధుల నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరయ్యాయని, భూ సేకరణ పూర్తయిన తర్వాత పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ సిసి రోడ్డు అవసరతను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లంగానే వెంటనే మంజూరు చేశారని, సిపిఐ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. శివారు కాలనీల్లో కూడా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయితీ రాజ్ డిఇ ఇఫ్రాన్, ఏఇ శ్రీరాములు, గ్రామపంచాయితీ ఇఒ శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఎస్‌వివిఎస్ నాయుడు, భాస్కర్ రావు, శివాజీ,త్రిమూర్తులు మహేష్, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, రమాకాంత్, రాజీవ్, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, నవాబ్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుటారి రాజు ఎన్నిక

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఫర్వాణ మీటింగ్ హాల్ గన్ ఫౌండ్రి హైదరాబాద్ లో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆర్లగూడెం దుమ్ముగూడెం మండలం లో క్రాఫ్ట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బుటారి రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుటారి రాజు మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, మండల జిల్లా మరియు రాష్ట్ర కమిటీల మధ్య వారధిగా పనిచేస్తానని, బాల బాలికలు అందరికీ నాణ్యమైన సమానమైన విద్యను అందించేందుకు సంఘం చేసే కృషిలో పాలుపంచుకుంటానని, న్యాయమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దశగా అడుగులు వేస్తానని అన్నారు. తనను ఎన్నిక చేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కౌన్సిలర్లు జి.హరిలాల్, కె.ముత్తమ్మ, బి.ప్రసాదరావు, కె.మాధవరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జె.సరళ, వి.సరియ, జెమహేష్, బి.రమేష్, డి.ఉమాదేవి జి.కిషన్, ఎస్.కృష్ణబాబు, బి.హనుమంతు, ఎండి.ఆసియా సుల్తానా వివిధ మండలాల బాధ్యులు బూటారి రాజు కు అభినందనలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డకట్ట వేయండి

**-ఎమ్మెల్యే డా.తెల్లంకు న్యూడెమోక్రసీ వినతి**

*చర్ల, ప్రభాతవార్త :*



విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణాకు అడ్డు కట్ట వేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మంగళవారం మండల పర్యటనకు వచ్చిన డా.తెలం వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ .. ఇసుక లారీలు చీ కత్తిగూడెం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై 24 గంటలు వాహనాలు నిలిచిపోవడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా ఉందని అనేక సార్లు విన్నవించామని,ఇసుక వాహనాలను రోడ్లమీద వెచ్చలవిడిగా తిప్పడంతో ఆదివాసి విద్యార్థిని యువకులు మరణిస్తున్నారని, గ్రామాల రోడ్లు మొత్తం దెబ్బతింటున్నాయని దుబ్బతో అనేకమందికి అనారోగ్యం పాలవుతున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం ద్వారా కోరామన్నారు. నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డబ్బులు పొదుపుపై విద్యార్థులకు అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం గ్రామంలో ఉన్న ఎంపీయూపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డబ్బులు పొదుపు చేసే విధానంపై మంగళవారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీజీవీబీ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలు డబ్బును ఏ విధంగా పొదుపు చేయాలో మెజిషియన్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం గ్రామస్తులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలో భద్రాచల శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం పర్యటించి పలు రహదారులకు శంకుస్థాపన చేశారు. ఎన్నికల ముందు అచ్యుతాపురం గ్రామస్తులకు రహదారి నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు నిలబెట్టుకున్నారు. ఎన్నో యేండ్లుగా రహదారి సౌకర్యం లేక పలు ఇబ్బందులు పడుతున్న అచ్యుతాపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. లక్ష్మీనగరం గ్రామం నుంచి అచ్యుతాపురం మీదుగా గంగోలు గ్రామం వరకు సుమారు రూ.2.8కోట్ల సీఆర్ఆర్ గ్రాంట్ ద్వారా నిధులు మంజూరు చేసి అట్టి నిధుల ద్వారా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే ఇటీవల దుమ్ముగూడెం గ్రామ పర్యటించి, గ్రామంలో నివసిస్తున్న డబుల్‌బెడ్‌రూంలో నివసిస్తున్న ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. డబుల్‌బెడ్‌రూం నివాస ప్రాంతంలో అంతర్గత రహదారులు బురదమయంగా ఉండి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళారు. దుమ్ముగూడెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజల విజ్ఞప్తి మేరకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద అంతర్గత సీసీ నిర్మాణ పనులకు సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.11.16లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీరామ్, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, మాజీ జడ్పీటీసీ అన్నెం సత్యనారాయణమూర్తి, బత్తుల శోభన్‌బాబు, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, లంకా రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కి ఎంపికైన రాహుల్ విజ్ఞాన్ విద్యార్థిని రుత్విక

*చర్ల, ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో ఈ నెల 23న జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్10 బాలికల విభాగంలో 300 మీటర్ల పరుగు పందెం లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థిని ఆత్మకూరి రుత్విక జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యింది.డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాలలో జరిగే అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్,రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డి.ఎన్ కుమార్,డాక్టర్ ప్రతిభ,టీవీపీసీ శాస్త్రి, ప్రిన్సిపాల్ వర్మరాజు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందనలను తెలియజేశారు.

## చెక్‌డ్యాములలో నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*చర్ల, ప్రభాతవార్త :*



మారుమూల ప్రాంతం లోని గిరిజన రైతులు వర్షాధారం పంటలపైనే ఆధారపడకుండా గ్రామాలలో చెక్ డ్యామ్‌లో నీటిని నిలువ చేసుకొని వేసవికాలంలో కూడా సీజన్లను బట్టి పంటలు పండించుకొని సేంద్రియ ఎరువులతో పంటలు పండించి తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొంది జీవనాధారం పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని కూర్నపల్లి బత్తినపల్లి గ్రామాలలోని పంట పొలాల్లో ఉన్న చెక్ డాంలను ఆయన పరిశీలించారు. చెక్ డ్యాముల నిర్వహణ సరిగా లేకపోవడంతో నిరు నిలువ ఉండకుండా వృధాగా పోవడంతో పంటలకు సరిపడా నీరు అందక పంటలు పండగ పోవడంతో రైతులు చాలా నష్టపోతారని అందుకు సంబంధిత ఇరిగేషన్ అధికారులు అసంపూర్తిగా ఉన్న జగడాములను త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి నీటిని నిలువ ఉండేలా చూసి రైతులకు నీటి కొరత లేకుండా చూడాలని అందుకు సంబంధిత ఇరిగేషన్ అధికారులు చెక్ డ్యాములకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని గ్రామాలలో తక్కువ ఖర్చుతో గిరిజన రైతులు పంటలు పండించుకొని అధిక దిగుబడులు పొందడానికి కొత్తగా చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. అనంతరం కూర్నపల్లిలో కొత్తగా నిర్మాణం చేపట్టిన అంగనవాడి భవనం పరిశీలించి వెంటనే స్వాధీనం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ కు ఆదేశించారు. అనంతరం చింతగుప్పలోని జిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల చేత పాఠాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి పిల్లల యొక్క విద్యా పరంగా పరిజ్ఞానం చాలా బాగుందని వీరిని గురుకులం పాఠశాలల్లో చదవడానికి అవకాశం కల్పిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ భాస్కరన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఇరిగేషన్ డి ఈ తిరుపతి, ఏఈ యుగంధర్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాసరావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం విజయవాడకు చెందిన నరసింహమూర్తి రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసి ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# ప్రతి మండల కేంద్రంలో ఫిజియోథెరపీ సెంటర్ ఏర్పాటు

**జులై నాటికి జూనియర్ కాలేజీ ఏర్పాటు**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త

ప్రతి మండల కేంద్రంలో ఫిజియోథెరపీ సెంటర్ ను త్వరలో ప్రారంభించుకోబోతున్నామని అశ్వరావుపే టఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ, మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, చేశారు. చంద్రుగొండ మండల కేంద్రంలో విద్యుత్ ఉప కేంద్రానికి నూతనంగా రూ 7.5 లక్షలతో నిర్మించి సీసీ రోడ్డును, ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకి శంకుస్థాపన చేశారు. అనంతరం చంద్రుగొండ



గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వయం సంఘాల మహిళలకు ఐకెపి ద్వారా మంజూరైన రూ కోటి యాభై లక్షలు రూపాయల రుణాలకు సంబంధించిన చిక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సర కాలంలోనే చెప్పిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం జరిగిందన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై నిరాదరణ ఆరోపణలు చేస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని కానీ ప్రజలు వీరి మాటలను విశ్వసించడం లేదన్నారు. వచ్చే సంవత్సరం జూలై నాటికి చంద్రుగొండలో జూనియర్ కాలేజీని ప్రారంభించబోతున్నామని అలాగే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరపీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ సైదులు రెడ్డి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, విద్యుత్ ఏఈ ఎంఎల్ నరసింహారావు, మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా, నరసింహారావు,జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఇరు మండలాల నాయకులు దారం గోవింద్ రెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్ నల్లమోతు రమణ, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, పర్సా వెంకటేశ్వర్లు, వేముల రమణ, వేముల నరేష్, ఇమ్రాన్, వసీం, మెకానిక్ చారి, వేముల కోటి, చాపలమడుగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ 19వ త్రైవార్షిక మహాసభలను జయప్రదం చేయండి

కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:

అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ 19 వ త్రైవార్షిక మహాసభలు వచ్చే ఏడాది 2025లో ఫిబ్రవరి 22, 23తేదీల్లో రామగుండంలో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ఏబీకేఎంఎస్ కొత్తగూడెం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశము బిఎంఎస్ భవన్ కొత్తగూడెంలో కేంద్ర ఉపాధ్యక్షుడు బి.రాంసింగ్ అధ్యక్షతన





జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి మాధవ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... 22,23 ఫిబ్రవరి 2025న అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ మహాసభలు రామగుండంలో నిర్వహించనున్నారు. ఈ మహా సభల సమావేశానికి దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లోని ముఖ్య బాధ్యతల్లో ఉన్న సుమారు 1000 మంది బిఎంఎస్ యూనియన్ కార్యకర్తలు, ప్రతినిధులు, మరియు బిఎంఎస్ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. కావున మన యూనియన్ కార్యకర్తలు అందరూ ఇది మన ఇంట్లో శుభకార్యంగా భావించి, తమ శక్తి కొద్ది మన కర్తవ్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కు 32 సంవత్సరాల తరువాత ఈ గొప్ప అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్ పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, వినయ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, యం శ్రీనివాస్ కార్యాలయ కార్యదర్శి మరియు ఏరియా ఉపాధ్యక్షులు జివి కృష్ణారెడ్డి, నాయిని సైదులు, ఏరియా కార్యదర్శులు ఉట్ల గణేశ్, నాగ ప్రసాద్, లీల కృష్ణ, పిట్ సెక్రెటరీలు మల్లా రెడ్డి, నాగేశ్వర్ రావు, అయిత రవి, వీరకుమార్, ఠాకూర్, రీ.రాజేశ్, ఇసాక్, శ్రవణ్ కుమార్, తి.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర రావు, చారి, అజయ్ కుమార్, సుందర్ రావు, కాంట్రాక్ట్ యునియన్ ప్రధాన కార్యదర్శి ı. నాగేశ్వర రావు, సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం: ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.





భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చుని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనాధికారి శ్రీ రామ్,సీపీఓ సంజీవరావు,బీసీ సంక్షేమ అధికారి ఇందిర,వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు...

## పెద్దమ్మతల్లి ఆలయంలో మహాలింగార్చన, లక్ష బిల్వార్చన

పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:

పాల్వంచలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీక ఏకాదశిని పురస్కరించుకొని మహాలింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవ వేడుకలు



చంద్రుగొండ ప్రభాతవార్త

భారత రాజ్యాంగం అవతరించి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రుగొండ మండల వ్యాప్తంగా మంగళవారం భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న 14 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక పెసా గ్రామసభలు నిర్వహించి. గ్రామసభల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటిస్తామని అందరితో కలిసి ప్రమాణం చేయించారు. అనంతరం గ్రామపంచాయతీ నూతన ఓటర్ లిస్ట్ ను ఈత పార్టీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించబడింది. అలాగే భారత రిపబ్లిక్ ఆవిర్భావానికి గుర్తుగా జనవరి 26, 1950న అమలులోకి వచ్చిందని. భారత రాజ్యాంగం యొక్క పొడవు దాని కంటెంట్ యొక్క సమగ్ర మరియు వివరణాత్మక స్వభావానికి నిదర్శనం అన్నారు. మన రాజ్యాంగం ఉపోద్ఘాతం మరియు 470 ఆర్టికల్‌లను 25 భాగాలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, పార్టీల నాయకులు, కొనకండ్ల వెంకట రెడ్డి, దారా వెంకటేశ్వరరావు, దారం గోవిందరెడ్డి, వారాధి సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్ రావు, మరకాల రవీందర్ రెడ్డి, రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

చంద్రుగొండ ప్రభాతవార్త



విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని తహశీల్దార్ బి సంధ్యారాణి ఆదేశించారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక ఎంఈఓ ఎం సత్యనారాయణ తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె వంటశాలను సందర్శించి. అక్కడున్న కూరగాయలు ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిల వద్దకు వెళ్లి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెనూ రికార్డులను, పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఈరోజు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా తమకు న్యాయమైన భోజనాన్ని అందిస్తున్నారని తెలుపడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



*జూలూరుపాడు, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గంగారం తండా గాంధీనగర్ గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిసి రోడ్లకు భూమి పూజ చేశారు గంగారం తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రైతు ఏర్పాటుచేసిన పశువుల షెడ్డు ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిసి రోడ్లకు 7.50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిం దని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందజేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేశారని డిసెంబర్ 9వ తేదీ సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా 2 లక్షల లోపు రుణాలు మాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని త్వరలో నిరుపేదలక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు.

**- శిలాఫలకం ఏర్పాటు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం....**

మంగళవారం మండలంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు శంకుస్థాపన కార్యక్రమం వద్ద శిలాఫలకం లేకపోవడం తో ఇదేం శంకుస్థాపన అంటూ పంచాయతీ అధికారి పై అసహనం వ్యక్తం చేశారు బాధ్యతారహితంగా వ్యవహరించడం తగదని ఇలాంటి సమస్య తిరిగి జరగకుండా చూసుకోవాలని మందలించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ధరావత్ రాంబాబు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు రామిశెట్టి రాంబాబు లచ్చు నాయక్ తాళ్లూరి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



*జూలూరుపాడు, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామ్ దాస్ నాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు దీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావని ఎందరో మహాత్ములు గొప్ప వ్యక్తుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర భారతంగా అవత రించిందని అన్నారు ప్రతి వ్యక్తికి సమాన హక్కులు నిర్ధారించడం రాజ్యాంగం వల్లే సాధ్యమవుతుందన్నారు అంబేద్కర్ ఒక విజన్ కలిగిన మహా నీయుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మాలోత్ మంగీలాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ధరావత్ రాంబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ దళిత సంఘ నాయకులు కార్యక్రమ నిర్వాహకులు వేల్పుల నరసింహారావు , పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ మోదుగు మణికుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## కేటీపీఎస్ 5 6 దశల సీఈను సన్మానించిన ఇంజనీర్ల సంఘం నాయకులు

*పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్గా ఎం.ప్రభాకర్ రావు పదవి బాధ్యతలు చేపట్టి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సి ఈ చాంబర్లో ఆయన కలుసుకొని పూలబుకే ఇచ్చి శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఇంజనీర్ల సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉమామహేశ్వర రావు, జయభాస్కర్ చంద్ర కళాధర్, ప్రదీప్, దివాకర్. మధుసూదన్, పావని, రజిత, పాలుగొన్నారు

## కేటీపీఎస్లో రాజ్యాంగ దినోత్సవం



*పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు ఆద్వర్యంలో కేటీపీఎస్ 6 వ దశ పరిపాలనా భవనంలో "భారత రాజ్యాంగ దినోత్సవం" ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో సీఈ ప్రభాకర రావుతో పాటు ఎస్ఈలు వెంకటేశ్వర్లు, ధర్మారావు, కృష్ణ, మొక్షవీర్ గారు, రామా రావు, కిరణ్, యడ్ల శ్రీనివాస్, ఇంజనీర్లు పాల్గొనటం జరిగినది. ఈ సందర్భంగా సీఈ ప్రభాకర రావు మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగ స్ఫూర్తిని వివరిస్థూ కార్మికులు, ఇంజనీర్లు క్రమశిక్షణతో పనిచేసి మంచి ఉత్పత్తిని సాధించాలని ఆకాంక్షించటం జరిగినది.

## శాఖా గ్రంథాలయములో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

### - పాల్గొన్న స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థులు



*పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శాఖా గ్రంథాలయంలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లైబ్రేరియన్ కే. మధుబాబు మాట్లాడుతూ... భారత సామాజిక, ఆర్థిక పరిస్థితులు మరియు అనేక ఇతర అంశములను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని, అట్టి భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకొనుట ప్రతి భారత పౌరునికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విశేషములను ప్రతి భారత పౌరుడు తెలుసుకొని పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగార్దులు,పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ పీహెచ్సీ రేగళ్ల మారుమూల ప్రాంతాల సబ్ సెంటర్ బంగారు చెలక, మైలారంలను సందర్శించి మాతా, ఆరోగ్య సేవలు, ఇమ్యునైజేషన్ను పరిశీలించి లక్ష్యాలను పూర్తి స్థాయిలో పూర్తి చేసి నియంత్రణ కోసం జ్వర సర్వే నిర్వహించాలని ఆదేశించారు. జ్వరపీడితులు, వ్యాధుల నియంత్రణకు సమాజానికి అవగాహన కల్పించేందుకు ఆరోగ్య విద్య అత్యంత ముఖ్యమని అన్నారు. చివరగా మైలారం సెంటర్ పనితీరును సంతృప్తి పరిచారు మరియు మంచి ఆరోగ్యం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతి. పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



*పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం నాగారం కాలనీ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కొత్వాల మాట్లాడుతూ... మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఉపాధి హామీ పథకం నుండి కోళ్ల పెంపకం షెడ్లు, గేదెల షెడ్లు, అజోల్ల గడ్డి పెంపకం, పండ్ల మొక్కల పెంపకం, వంటి పథకాలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, డి ఎల్ పి ఓ రమణారావు, ఎంపీడీవో నారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఏ.పీ.వో పోరండ్ల రంగా, ఏ.పి.ఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు సాయిరాం, శ్రీహరి ఉపాధి హామీ సిబ్బంది లక్ష్మి, శంకర్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ, సేవియా, మురళి , పాల్గొన్నారు.

## పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహాపడిపూజ



*పాల్వంచ టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. కార్తీక సోమవారం రాత్రి దేవాలయంలో 18 మెట్ల వద్ద జరిగిన మహాపడిపూజ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహమూర్తి, ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున గణపతి హోమం, పలు అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాత్రి 18 మెట్ల కు ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వాములు భక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా దేవాలయం నూతన అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవస్థానం ట్రస్టు సభ్యులు మేడిది సంతోష్ గౌడ్, కాల్వ భాస్కరరావు, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, వేమారెడ్డి, దేవాలయ నూతన కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఆటో డ్రైవర్స్ బాధ్యతగా ఆటో నడపాలి

.చింతకాని నవంబర్ 26 ప్రభాత వార్త...

మండల కేంద్రంమైన చింతకాని నుండి ఖమ్మం వెళ్లే రోడ్డు మార్గంలో ఆటోలు నడిపే డ్రైవర్లు అందరు బాధ్యతాగా నడపాలని యూనియన్ అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా తెలిపారు. మంగళవారం లచ్చగూడెం గ్రామంలో కస్తూర్బా స్కూల్ సమీపంలో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క మండలాల నుండి చింతకాని మండల కేంద్రం మీదగా ఖమ్మం వెళ్తూన్న వారు చేసే చిల్లర దొంగతనాల వలన చింతకాని మండలంలో ఉన్న ఆటో యూనియన్ వారికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు అలా పక్క మండలం నుండి మన రూట్ లో వెళ్లే ఆటో డ్రైవర్లను రానివ్వకుండా చేయాలని వారన్నారు. ఇప్పటివరకు చింతకాని మండలంలో ఉన్న ఆటో



యూనియన్ కి ఎలాంటి చెడ్డపేరు రాలేదని ఇలా పక్క మండలాల నుంచి మన రూట్ లో ప్రయాణం చేసే ఆడ పిల్లల విషయంలో ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తిస్తున్న వారిని మన రూట్ లోకి రానివ్వకుండా అరికట్టాలన్నారు. చింతకాని యూనియన్ ఆటో డ్రైవర్లు గతంలో ఆటోలో ప్రయాణం చేసే ప్రయాణికులు తమ సామాగ్రిని మర్చిపోయిన తిరిగి ఇంటికి తీసుకెళ్ళి అప్పగించాటం జరిగిందని ఆయన తెలిపారు నేరడ గ్రామానికి చెందిన మట్ట కాలేసు అనే ఆటో డ్రైవర్ లచ్చగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ ఖమ్మం నుండి వస్తూ తమ బంగారపు నగలను, నగదును ఆదమరిసి వెళ్ళిపోతే నగదు ఆభరణాలను ఆమెకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడన్నారు. ఈ విధంగా మన రూట్ లో ఆటో నడుపుకొని జీవనం కొనసాగించి ఆటోడ్రైవర్లు నిజాయితీగా ఉంటున్నామని పక్క మండలాల నుంచి వస్తున్న డ్రైవర్ల వల్ల మాకు చెడ్డ పేరు వస్తుందని వారిని మన రూట్లో రానివ్వకుండా చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ వై శ్రీను కోశాధికారి గోగుల వెంకన్న ఆటో యూనియన్ యేసు, దీనిష్, సుధాకర్, పెద్ద సైదా, మట్ట కాలేసు, ౖ రమేష్, రామయ్యా, దస్తగిరి, మాతంగి ప్రసాద్, గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జీరో టీల్లైజ్ పద్ధతిలో మొక్క జొన్న సాగు చేసుకోండి..

చింతకాని నవంబర్ 26 ప్రభాతవార్త...

.జీరో టీల్లైజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చని మదిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర తెలిపారు మండల పరిధిలోని కొదుమూరు, రాఘవపురం గ్రామంలో జీరో టిల్లేజ్ మొక్కజొన్న పండించే రైతుల పంట పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ వరి పంట కోసిన తర్వాత జీరో టిల్లైజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయడం ద్వారా వచ్చే లాభాలను రైతులకు వివరించారు వరిలో జింక్



దాతు లోపాన్ని వివిధ రకాల పోషకల లోపాన్ని నివారించడం జరుగుతుందన్నారు ఈ పద్ధతి లో తక్కువ నీటి అవసరం ఉంటుందని ఆయన అన్నారు మండలంలోని రామకృష్ణాపురం బస్వాపురం అనంతసాగర్ లచ్చగూడెం కొదుమూరు రాఘవపురం గ్రామాల్లో అధిక సంఖ్యలో రైతులు ఈ విధానములో సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు దీని వలన ముఖ్యంగా కలుపు నివారణ జరుగుతుందని రైతు సోదరులందరూ తగిన సమయంలో కలుపు నివారించుకొని అధిక దిగుబడిన పొందవచ్చు అని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారులు రాము,ఆయుష్య ఫాతిమా రైతులు అబ్బురు మహేష్ ,కొల్లి గోవిందరావు,కొల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతిశీలతకు మార్గదర్శి మన రాజ్యాంగం

## 75 ఏండ్ల రాజ్యాంగ సంబురాలు ప్రమాణం చేసిన న్యాయవాదులు జడ్జి

మధిర నవంబర్ 26 ప్రభాతవార్త

మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని దానిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించి మంగళవారం నాటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం సుప్రీం కోర్టు ఆదేశాలలో భాగంగా మధిర కోర్టు లో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తో న్యాయమూర్తి టి. కార్తీక్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,బి.



పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు ,సుంకు మోహనదాస్, తూములూరి కృష్ణారావు,చింతల గోపాల్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, కావూరి రమేష్, నంబూరి జనార్ధనరావు,చావలి రామ రాజు, టి. వెంకటరావు, కోట జ్ఞానెస్ ,జే.రమేష్ , ఎం .సతీష్, పి.శ్రీనివాస్ ,మహిళా న్యాయవాదులు సునీత, సంధ్య తదితరులతో పాటు త్పి జన్ను భద్రయ్య, కోర్టు సూపరింటెం డెంట్ సత్యనారాయణ ,శరత్,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు. మున్సిపాలిటీలో : రాజ్యాంగ



దినోత్సవాన్ని పురస్కరించుకొని మధుర మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కమిషనర్ అరిగల సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పంజలు ఘటించారు. అనంతరం కమిషనర్ రాజ్యాంగంపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, మేనేజర్ ఉదయ్ కుమార్, దీని నరేష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఎర్రుపాలెం, నవంబర్ 26, ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, నాయకులు మల్లెల లక్ష్మణ్‌రావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, గూడేటి బాబూరావు, దేవరకొండ శ్రీనివాసరావు, బాణావత్ శ్రీను, నంద్రు జనార్ధన్, దేవరకొండ వెంకటరత్నం, బొబ్బిళ్లపాటి బాబూరావు, నంద్రు బాబూరావు, గూడేటి మోహన్‌రావు, దేవరకొండ సుధాకర్, ప్రసాద్, గుర్రాల పుల్లారెడ్డి, జానకీశివ,



దేవరకొండ అనిల్‌కుమార్, జగన్నాథం, పర్వతరెడ్డి, సూరంశెట్టి రాజేష్, షేక్.శభాష్, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, వాసు, బాలరాజు, దేవరకొండ భూషణం, శ్రీను పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం నర్సరీని సందర్శించిన జాయింట్ కమీషనర్



ముదిగొండ ప్రభాతవార్త నవంబర్ 26

మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో నవంబర్ 26 1949 సంవత్సరం 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలులో భాగంగా జాయింట్ కమీషనర్ ఎమ్.ఏ క్రిష్ణన్ నర్సరీ ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న కూలీలు కన్నోజు అమరావతి, సోమనబోయిన రాజ్యలక్షికి శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే పండ్రేగుపల్లి,ముదిగొండ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో (ఎమ్.డి.ఓ) ఎస్.శ్రీధర్ స్వామి,ఏపీడీ సీ.హెచ్ శ్రీనివాసరావు,ఈసీ వెంకటేశ్వర్లు,ఏపీ.ఎమ్ కల్పన, ఏ.పీ.ఓ రంగ నాయకమ్మ,గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గోపీ స్వరూప రాణి, టీ.ఏ రమేష్,నరేష్, నగేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీలను కాపాడుకోవాలి

బోనకల్ :ప్రభాతవార్త,



పేద ప్రజలు, కార్మికులు, అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాటాలు చేసేవారు స ॅ వ ా జ ం ల ో త గ్గ ు త ు న్నా ర ని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎర్రజెండాను, కమ్యూనిస్టు పార్టీలను కాపాడు కోవా లని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందన్నారు. వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో త్యాగాలకు నిలియంగా జిల్లాలో బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన చరిత్ర ఉందని, పేదవాడికి ఈరోజు కష్టం కలిగిన వారి వెన్నంటే ఉండి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ నే నని అన్నారు. పెట్రోల్ ధరలు పెరిగిన, డీజిల్ ధరలు పెరిగిన, నిత్యవసర ధరలు పెరిగిన, పేదవాడు దరిచేరి జెండా ఎర్రజెండా నే అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంతంలో నిరుపేదలకు భూముల పంచిన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈరోజు దేశంలో రాష్ట్రంలో ఎన్నో పార్టీలు వస్తూ ఉంటాయి పోతుంటాయి కానీ వందేళ్లు అధికారం లేకున్నా నిలబడగలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సీపీఐ నీ బలోపేతం చేసుకోవడం కోసం ఖమ్మం జిల్లాలో నిర్మాణపరంగా పార్టీ ఎదుగుదల కోసం మళ్లీ కమ్యూనిస్టు పార్టీని పునర్ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ముల జితేందర్ రెడ్డి, ౦ తాటి వెంకటేశ్వర రావు, ఏ తోట రామాంజనేయులు, ఆనందరావు , ఆకెన పవన్, బుర్రి నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు

## విన్ ఫీల్డ్ స్కూల్ లో "గ్రాండ్ పే రెంట్స్ డే" వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, (ప్రభాత వార్త):*
స్థానిక విన్ ఫీల్డ్ హై స్కూల్ లో "గ్రాండ్ పేరెంట్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 1 నుండి 5 తరగతుల విద్యార్థుల తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ గత్తె పూణరావు, పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. గ్రాండ్ పేరెంట్స్ వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కొంత మంది గ్రాండ్ పేరెంట్స్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు, శిక్షణ పట్ల మేనేజ్ మెంట్ చూపుతున్న శ్రద్ధను కొనియాడారు. సరదా గేమ్ లను నిర్వహించారు. ప్రతీ విద్యార్థి వారి, వారి గ్రాండ్ పేరెంట్స్ కు పూలతో పాదాభివందనం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




## రేపు జాబ్ మేళా జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

*ఖమ్మం, నవంబర్ 26, ప్రభాత వార్త :*
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఖమ్మంలోని సర్వగ్రాం ఫైనాన్స్ కంపెనీ లో బ్రాంచ్ రిలేషన్షిప్ అధికారి (20) పోస్టులకు, సికింద్రాబాద్ లోని కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రైవేట్ కంపెనీలో హాస్పిటల్ బిల్లింగ్ (25) పోస్టులకు, జిడీఏ నర్సింగ్ అసిస్టెంట్ (10) పోస్టుల్లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 22 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 29 వయస్సు గల, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8247255859 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

### ప్రతి ఒక్క చేతి వృత్తులవారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్

*మణుగూరు, (ప్రభాతవార్త),నవంబర్26:*
అన్ని వర్గాల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు స్నేహ గార్డెన్ లో జరిగిన పీఎం విశ్వకర్మ లబ్ధిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన స్కీం పీఎం విశ్వకర్మ యోజన అని అన్నారు. ప్రతి ఒక్క చేతి వృత్తుల వారు స్కీను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరు పేద వర్గాలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పేద వర్గాలకు అన్యాయం చేస్తుందన్నారు. 11 ఏళ్లలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ సమావేశంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం జిల్లా కోఆర్డినేటర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్, రాష్ట్ర బీజేపీ నాయకులు తాండ్ర వినోద్‌రావు, జంపన సీతారామరాజు, పి. బాలరాజు, ముసుకు శ్రీనివాసరెడ్డి, పున్నం భిక్షపతి, యం.దుర్గారావు, లింగపల్లి రమేష్, డి. వెంకటేశ్వర్లు,కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, చెన్నారావు, మోహన్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## భారత రాజ్యాంగ స్ఫూర్తితో బాధ్యతగా విధులు నిర్వహించాలి

### -మణుగూరు ఏరియా ఏస్వోటూజీఎం డి. శ్యాంసుందర్

*మణుగూరు, (ప్రభాతవార్త),నవంబర్26:*
ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో బాధ్యతగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా ఏస్వోటూజీఎం డి. శ్యాంసుందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న చట్ట సభలో ఆమోదించబడి అమలులోకి వచ్చిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామన్నారు. తొలుత రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ కమీషనర్ కనకమ్మ, ఏరియా అధికారులు ఎస్. రమేష్, వీరభద్రుడు, అనురాధ,డాక్టర్ శేషగిరిరావు, మధన్ నాయక్, వెంకటేశ్వర్లు,రామకృష్ణ, అవినాష్, సింగు శ్రీనివాస్, ఒంకారిబాపు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

**బొగ్గు గనుల భవిష్య నిధిపై త్రైపాక్షిక సమావేశం....**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా ఎస్వోటూజీఎం డి. శ్యామ్‌సుందర్ అధ్యక్షతన మంగళవారం ఏరియా బొగ్గు గనుల భవిష్య నిధిపై త్రైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంపీఎఫ్ కమీషనర్ కనకమ్మ పాల్గొని మాట్లాడారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల సీఎంపీఎఫ్,సీపీఎంఎస్ త్వరగా చెల్లించుటకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పోర్టల్ ద్వారా ఎలాంటి తప్పులు లేకుండా అన్ని ధృవపత్రాలు ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాల నుంచి తప్పని సరిగా సీఎంపీఎఫ్ రికవరీ చేయాలన్నారు. విడోపెన్షన్ క్లైమ్స్ అన్నింటికి సంబంధించి బ్యాంకు ద్వారా సెటిల్మెంట్ చేయటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు ఎస్. రమేష్, వీరభద్రుడు, అనురాధ,డాక్టర్ శేషగిరిరావు,మధన్‌నాయక్, వెంకటేశ్వర్లు,రామకృష్ణ, అవినాష్, సింగు శ్రీనివాస్, ఒంకారిబాపు, సీతారాం, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రియదర్శిని లో ఆర్డీఐఓ ఇన్ హౌస్ హ్యాకథాన్ పోస్టర్ ఆవిష్కరణ

*ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, (ప్రభాత వార్త):*
ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీఐఓ హ్యాకథాన్ పోస్టర్ ఆవిష్కరణ ను మంగళవారం కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6, 7 తారీకులలో ప్రియదర్శిని కళాశాల విద్యార్థినులకు హ్యాకథాన్ ప్రోగ్రాం జరుగుతుందని, ఈ ప్రోగ్రాంలో వివిధ విభాగాల్లో ఉన్న విద్యార్థినులు అందరూ పాల్గొనాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్డీఐఓ సంస్థ ప్రతినిధి కార్తీక్ నామ, ,ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ ,అకాడమిక్ డైరెక్టర్ శ్రీ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.






## విదేశాలకు వెళ్లి చదవాలనుకునే మైనార్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సత్యనారాయ

### ఉచిత కోచింగ్ కొరకు నవంబర్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

*ఖమ్మం, నవంబర్ 26, ప్రభాత వార్త :*
విదేశాలకు వెళ్లి చదవాలనుకునే మైనార్టీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్శీ, బౌద్ధులు) విద్యార్థుల కొరకు ఎజిఆర్ఈ, ఐఇఎల్టిఎస్, జీఎంఏటి పరీక్షలకు తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి, అర్హత గల మైనార్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 30 లోపు తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, మూడవ అంతస్తు, జామియా నిజామియ భవన సముదాయం, గన్ ఫౌండ్రీ, ఆబిడ్స్, హైదరాబాద్ నందు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణకు 29లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవిబాబు

*ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, (ప్రభాత వార్త :*
ఇంటర్మీడియట్ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థినులు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 29 లోగా అందజేయాలని రవి బాబు ఆ ప్రకటనలో తెలిపారు

# రెజొనెన్స్ వీడివోస్ కాలనీ స్కూల్లో 75వ రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 26, ప్రభాతవార్త:**
నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెజొనెన్స్ స్కూల్ వీడివోస్ కాలనీ, ఎన్‌సిసి విద్యార్థులు స్కూల్ నుండి జెడ్‌పి సెంటర్‌లో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీని రెజొనెన్స్ వీడిఓస్ కాలనీ డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్‌సిసి విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాత నినాదాలతో ప్రదర్శన కార్డులు పట్టుకుని ఇల్లందు క్రాస్ రోడ్ నుండి జెడ్‌పి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మన భారత రాజ్యంగం 75వసంతాలు పూర్తి చేసుకుని ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆదర్శ ప్రాయంగా అతి పెద్ద




ప్రజాస్వామ్య దేశాన్ని పరిపాలించుటకు కరదీపికగా ఉపయోగపడుతున్న డా.బి.ఆర్.అంబేద్కర్ రూపశిల్పిగా నిర్మించిన ప్రపంచంలోని అత్యంత పొడవైన రాజ్యాంగమని ఇటువంటి రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరులుగా మనమంతా బాధ్యతాయుత బాధ్యతలు నిర్వహిస్తూ సమాజంలోని సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగించుటకు మన రాజ్యాంగం ఇచ్చిన విలువలను నియమ నిబంధనలు పాటిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎన్‌సిసి విద్యార్థులు క్రమ శిక్షణకు మారు పేరని పౌరులుగా గుర్తు ఎరిగి బాధ్యతగా రాజ్యాంగంపై ప్రజలకి ఆలోచన శక్తి కలుగునట్లుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి మహానీయుడు రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషిని ప్రజలకు తెలియునట్లుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారని డైరెక్టర్ కొండా శ్రీధర్ తెలియజేశారు. ఇంత చక్కటి ఆలోచనతో ఎన్‌సిసి విద్యార్థుల ప్రదర్శనను నిర్వహించారని డైరెక్టర్ నీలిమ కొనియాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఎన్ఓ 3వ ఆఫీసర్ ఆర్.ప్రభాకర్, ప్రిన్సిపాల్ టి.గోపాలకృష్ణ, పిఈటిలు పాల్గొన్నారు.

## అహిల్యాబాయి హోల్కర్ జీవితం ఎందరికో ఆదర్శం

**ఖమ్మంలో లోక మాత అహిల్యాబాయి హోల్కర్ పుస్తక ఆవిష్కరణ**

**ఖమ్మం , నవంబర్ 26, ప్రభాతవార్త**
అహిల్యాబాయి హోల్కర్ జీవితం ఎందరికో ఆదర్శం అని అఖిల భారత సమరసత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం అహిల్యా బాయి హోల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మం నగరంలో సంఘ కార్యలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో 16 మందికి పైగా మహిళలు ప్రధాన పాత్ర పోషించారని, చిత్తు ప్రతిని తయారు చేయటంలో విశేష కృషి సల్పిన బి ఎన్ నర్సింగ రావు, డా రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభ భాయి పటేల్ తో పాటు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డా బి ఆర్ అంబేద్కర్ చేసిన ప్రయత్నం వల్ల అందరికి ఆమోద యోగ్యమైన రాజ్యాంగం లభించి ఒదన్నారు. కుల, మత, లింగ, భాష, ప్రాంత భేదం లేకుండా సమాన హక్కులు ప్రసాధించిందని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమరసత వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జయపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌బిఐటి ఎంబార్క్ ఫ్రెషర్స్‌డే వేడుకలు

**మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనది**
**కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 26, ప్రభాతవార్త:**
పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్‌బిఐటి నూతన విద్యార్థులను ఆహ్వానించింది. మంగళశారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సియస్‌ఈ సీనియర్ విద్యార్థులు ఎంబార్క్ పేరుతో నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని ఎదుగుదలను పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమ శిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు. అటానమస్ హోదాతో తొలిసారిగా కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్‌మెంట్ వచ్చేలా




కృషి చేస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేశామని మొదటి సంవత్సరం నుండే కోడింగ్ ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఇన్‌ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐసిటి ఆకాడమీ, హానివెల్, మాంగోడీబీ, ఐబియమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో అవగాహన ఒప్పందాలతో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తిస్థాయి ఇంజనీర్‌లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్లేస్‌మెంట్‌లో సైతం హైదరాబాద్‌కు దీటుగా నిలిచామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు, విభాగ అధిపతి డా.కె.స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## జాతీయ స్థాయి క్రీడల పోటీలకు ఎంపికైన శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 26, ప్రభాతవార్త:**
ఇటీవల భువనగిరిలో జరిగిన రాష్ట్ర క్రీడల పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి ఎంపికయిన శ్రీ చైతన్య ఇంటర్‌నేషనల్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 బాలుర విభాగం కబడ్డీలో సోను, వాలీబాల్ విభాగంలో యస్.డి.అర్షిద్, కరాటీ విభాగంలో లోకేష్, అండర్ 14బాలికల విభాగంలో వాలీబాల్‌లో అర్షియా, త్వరలో జరిగే జాతీయ స్థాయి క్రీడలు ఎంపిక అయినారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముందుంటారని జాతీయ స్థాయిక్రీడలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఎంపికయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీ విద్య మాట్లాడుతూ క్రీడల పోటీలలో నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం శ్రీ చైతన్య విద్యార్థులుగా నిలవడం ఆనందదాయము అనీ, ఎప్పటికైనా శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డిజియం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, జోనల్ పిఈటి, నాగరాజు ఆధ్వర్యంలో పిఈటిలు శివకృష్ణ, సునిత, జాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-14 టెన్నిస్ జట్టులో న్యూవిజన్ విద్యార్థికి స్థానం

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 26, ప్రభాతవార్త:**



జిల్లా స్థాయి పాఠశాల అండర్ 14 టెన్నిస్ రాష్ట్ర బాలుర జట్టులో స్థానిక న్యూవిజన్ పాఠశాల విద్యార్థి వీర వర్ధన్ కొరివి (7వ తరగతి) జిల్లా జట్టులో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జె.వి.మైఖెల్ తెలిపారు. ఖమ్మం పటేల్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. మెరుగైన ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టులో స్థానం పొందిన న్యూవిజన్ విద్యార్థి వీరవర్ధన్ కొరివిను పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్.కార్తిక్, ప్రిన్సిపల్ జె.వి.మైఖెల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## మా ప్రాణాలు కాపాడాలి

### -మాజీ ఎంపీ సీతారాం నాయక్‌కు

### రాజుపేట గ్రామ ప్రజల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్26:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బొగ్గు లారీల నుంచి వచ్చే దుమ్ముదూళి నుంచి మా ప్రాణాలు కాపాడాలని, ఎంతో మంది శ్వాస కోశ వ్యాధులతో మృత్యువాత పడ్డారని, మా గ్రామ ప్రజల గోడు పట్టించుకోవాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామస్తులు మంగళవారం మణుగూరు స్నేహాగార్డెన్స్‌లో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు అజ్మీర సీతారాం నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం జిల్లా కోఆర్డినేటర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్, రాష్ట్ర బీజేపీ నాయకులు తాండ్ర వినోద్‌రావు, జంపన సీతారామారాజు, పి. బాలరాజు, ముసుకు శ్రీనివాసరెడ్డి, పున్నం భిక్షపతి, యం.దుర్గారావు, లింగపల్లి రమేష్, డి. వెంకటేశ్వర్లు,కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, చెన్నారావు, మోహన్‌రావు, రామారావు గ్రామస్తులు రమేష్, రాజకుమారి, శ్యామల, మునెమ్మ, మల్లేష్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల సమాచార పోలీసులకు తెలపండి

### సి ఐ వెంకటేశ్వరావు.

*పినపాక ప్రభాతవార్త, నవంబర్ 26.*

మండల పరిధిలో పరిసర గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినట్లయితే స్థానిక ఇ బయ్యారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు కోరారు.అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై పలుచోట్ల విస్తృత తనిఖీలు చేపట్టారు. టి కొత్తగూడెం జానంపేట, రావి గూడెం,చింతల బయ్యారం గ్రామం శివారులో గల గోదావరి వద్ద నావ నడిపే వ్యక్తుల నుంచి సమాచారం సేకరించారు. కొత్తగా ఎవ్వరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.తమ గ్రామాల్లో,కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే సమాచారం ఇవ్వాలన్నారు. శాంతిభద్రతలే లక్షంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు.కొత్తవారు అద్దెకు వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు వ్యాసనాలకు, అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అయన సూచించారు. ఏవైనా సమస్యలున్నా తమదృష్టికి తీసుకరావాలని లేదా 100కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్ లకు,వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. వాహానాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.స్వీయ రక్షణ కొరకు గృహలలో సి సి కెమెరాలను అమర్చుకోవాలన్నారు. ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్,పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్26:*

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమోదంపొంది అమలులోకి వచ్చి 75 ఏళ్ల పూర్తి అయ్యిందన్నారు. రాజ్యాగం స్పూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతంగా విధులు నిర్వహించాలన్నారు. తొలుత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ తిరుపతి, భాస్కర్‌రావు, సాంబమూర్తి,



అశోక్‌కుమార్, నాగిరెడ్డి, వీణా, సతీష్,శ్రీకళ, నవీన్, నర్సింహారావు, లక్ష్మణ్, సద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరు పట్టణంలో.....**:మణుగూరు పట్టణంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషిని గుర్తు చేసి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ రామారావు, ఆర్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలి

### పేదలకు అండగా ఎర్రజెండా

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

*పినపాక ప్రభాత వార్త, నవంబర్ 26.*

ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు.సిపిఎం మండల మహాసభ ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగింది. సభ ప్రారంభం ముందు సిపిఎం పతకాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్,జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన మహా సభ మడివి రమేష్ అధ్యక్షతన ప్రారంభించగా ముఖ్య అతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రపంచం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని సంక్షోభంతో విపరీతంగా నిత్యావసర ధరలు పెరుగుతున్నాయన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు రావడంలేదని మరోవైపు ఉన్న కంపెనీలు మూతపడుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి పెట్టుబడిదారులు ప్రజలపై భారాల



మోపుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం సంపన్నుల మీద వెయ్యాల్సిన పన్నులు సామాన్యులపై వేసి పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మడం చేస్తున్నారన్నారు.పినపాక ఏజెన్సీ ప్రాంతంలో రైతాంగం పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందని భవిష్యత్తు బాగుంటుందని భూములను ప్రభుత్వానికి ఇచ్చారని దీంతో ప్రభుత్వం బీటీపీఎస్ ల వంటి పరిశ్రమలు నిర్మించినప్పటికీ ప్రజలకు ఉపాధి కల్పించకపోగా వ్యాపారాలకు లాభాల పంటగా మారిందన్నారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఎక్కడ అమలు కావడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు.ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభ వేదికగా కావాలన్నారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. రైతు భరోసా పథకం, రైతుబంధు,కౌలు రైతులకు ఆర్థిక సహాయం ఎందుకివ్వలేదో చెప్పాలని నిలదీశారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం కాకముందే కాంగ్రెస్ పాలనపై ప్రజా వ్యతిరేకత మొదలైందని అయన అన్నారు. ఫార్మాసిస్టు పరిశ్రమలకు భూములు ఇచ్చేది లేదని బాధితులు తిరగబడుతుంటే వాళ్లు రైతులే కాదని పాలకులు అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలనను ప్రజలు సహించరని ఎర్రజెండా అండతో ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.బీజేపీ, కాంగ్రెస్ పాలకులకు ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయకుంటే వారికి ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉండి నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో ఉందని,భవిష్యత్తు ఎర్రజెండాదేనని కనకయ్య అన్నారు.ప్రజలలో తిరుగుబాటు పెరుగుతోందన్నారు.400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన బిజెపిని ప్రజలు తిరస్కరించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెచ్చా వెంకటేశ్వర్లు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని మెచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కార్యకర్తలు ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త.*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల నిధులతో నెల్లిపాక లో చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గొ ర్రముచ్చు వెంకట రమణ ఇంటి వద్ద నుండి రాళ్ల వాగు వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించనున్నారు. గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే రైతులకు ఎంతగానో ఉపయోగపడనుంది. అనంతరం మంద్రు నాగ సుధీర్ ఉపాధి నిధుల ద్వారా సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, వీరమాచినేని రాజశేఖర్, బిక్కసాని సత్యనారాయణ, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మండల వ్యవసాయ అధికారి సాయి శంతన్ కుమార్, ఉపాధి హామీ ఏపీఓ సీతారామయ్య, ఆర్ ఐ లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో తెలంగాణ సాంస్కృతిక కళా జాతర బృందం

*అశ్వాపురం, నవంబర్ 26, ప్రభాత వార్త*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ సంవత్సర కాలం పూర్తయి న సందర్భంగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలను ప్రజలకు తెలియజేసేందుకు తెలంగాణ సాంస్కృతిక కళా జాతర బృందం మంగళవారం మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా మొండికుంట ప్రధాన కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధిని కళాకారుల బృందం ప్రజలకు వివరిస్తూ తమ కళారూపాలను ప్రదర్శించారు. నెల్లిపాక బంజర లో కళా బృందం సభ్యులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిశారు. ఈ కార్యక్రమంలో కళా జాత బృందం సభ్యులు బాలు కాంపల్లి (టీమ్ లీడర్), అలవాల కృపానందం, గోవింద గురవయ్య, షేక్ ముసా, మిట్టపల్లి నరేందర్, స్నేహ, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని హరిహర క్షేత్రంలో భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కంఠస్థ పోటీల్లో 3వ తరగతి విభాగం నుంచి బి.కార్తికేయ, మన్విత, 4,5వ తరగతి విభాగం నుంచి బి.వన్షిక, బి.గౌతమ్, టి.నందన్, 6,7వ తరగతి విభాగం నుంచి ఏ.భరత్, సిహెచ్‌జశ్విత, పి. చందన, 8,9,10వ తరగతి విభాగం నుంచి తేజశ్విని, శృతిక, లేహ గెలుపొందారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులు





డిశంబర్ 1వ తేదీన జిల్లా స్థాయిలో జరగబోయే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఖమ్మం విభాగ్ మాతృశక్తి విజయలక్ష్మి, దుర్గ, వాహిని సంయోజిక స్వరశ్రీ, విశ్వహిందూ పరిషత్ జిల్లా హాయకార్యదర్శి కీర్తి ప్రసాద్, రాములోనియా, ఇల్లెందు ప్రఖండ ఉపాధ్యక్షులు డీకే శ్రీనివాస్, కార్యదర్శి ఎన్.జానకిరామ్, భరంగ్‌దళ్ సంయోజక్ అజయ్ ప్రసాద్‌పాపీ, శివమ్ రాజ్‌పుత్, ఉపేంద్రనాథ్, సంతోశ్, ప్రేమ్‌సాయి, శశాంక్, మైత్రేష్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హరిహర క్షేత్రం ఆలయ ఛైర్మెన్ గందె సదానందం, టేకులపల్లి గ్రావిటీ స్కూల్ అధినేత పుణ్య నాయక్, ప్రిన్సిపల్ బ్రహ్మచారి, గాయత్రి పరివార్ సతీశ్‌ఖండేల్‌వాల్, దోమల మహేశ్వరం, సంతోశ్, స్టేషన్ బస్తీ లక్ష్మి గణపతి ఆలయ అర్చకులు హరిగోపాల్‌శర్మ, సంతోశ్‌తివారీ, , బూచిరాజం, వంశీ తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
డిశంబర్ 20,21వ తేదీలలో ఇల్లెందులో సిపిఎం జిల్లా 3వ మహాసభలను నిర్వహించనున్నట్లు ఈ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర నేత ఏజె రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లెందు గడ్డపై ఇప్పటి వరకు జిల్లా మహాసభలు జరగలేదని మొదటి సారిగా జరగనున్న మహాసభలకు ఇల్లెందు పట్టణ వ్యాపారులు, విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, లాయర్లు, వైద్యులు, హార్ధికంగా, ఆర్ధికంగా సహాయం చేయాలని పేర్కొన్నారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ గడిచిన మూడేళ్లలో చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే





కార్యక్రమాలను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, షేక్ ఖాదర్, ఆలేటి సంధ్య, కె.మరియా, మాదారపు వెంకటేశ్వర్లు, ఎండి అబ్బాస్, శ్రీనివాస్, కొడెం బోస్, తాళ్లూరి పద్మ, కదరి వెంకటమ్మ, సత్యనారాయణ, జీ.వెంకన్న, పల్లి సుజాత, బి.సంతోశ్, కమల, హసీనా, సాదిక్, శ్రీనివాస్, యాకమ్మ పాల్గొన్నారు.

# ప్రజలను ఐక్యంగా ఉంచడంలో రాజ్యాంగం కీలకం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగంలో పరిపాలనా అంశాలే కాకుండా స్వేచ్ఛా, సమానత్వం, హక్కులు ,సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తుందని ఓయస్డీ కృష్ణయ్య అన్నారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో రిపబ్లిక్ ఆఫ్ఇండియా రాజ్యాంగం జనవరి 26, 1950న అమలులోకి వచ్చిందని ఆమోదం లభించింది మాత్రం నవంబర్ 26న అని అందుకే భారత రాజ్యాంగా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజీఎం(ఐఈడీ)గిరిధర్‌రావు, ఏరియా ఇంజినీర్ నరసింహారాజు, ఏరియా సేఫ్టీ అధికారి రామస్వామి, డీజీయం పర్సనల్ జీవి.మోహన్‌రావు, డీజీఎం సర్వే బాలాజీనాయుడు, డీజీఎం సివిల్ రవికుమార్, గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య,ప్రాతినిథ్య సంఘం ఫిట్ సెక్రటరీ యాదగిరి పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని కోర్టు ఏరియా సమీపంలోని సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నవంబర్ 25వ తేదీన ప్రతి సంవత్సరం ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో క్రిస్మస్ ట్రీ, నక్షత్రాన్ని అందంగా అలంకరించి విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. యేసు జనన వృత్తాంతాన్ని స్తుతిస్తూ, క్రైస్తవ గానాలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు. పెద్దలు, చిన్నారుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చర్చి ఛైర్మన్ పాస్టర్ రెవరెండ్ జాన్ బాబూరావు, వీరామణి, సండే స్కూల్ సూపరిండెంట్ తమ్మిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

# జనావాసాల్లో పట్టిన నాగు పాములను అడవిలో విడిచిపెట్టిన సంతోష్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:
ప్రాణధార స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ జనావాసాల్లో పట్టిన నాగు పాములను అడవిలో విడిచిపెట్టారు. కొత్తగూడెం పరిసరాలల్లో ఇళ్లలోకి వచ్చిన పాములను సమాచారం అందిన వెంటనే వెళ్లి పట్టుకొన్న పాములను సురక్షితంగా అడవిలో జనావాసాలకు దూరంగా అడవిలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... వన్య



ప్రాణులను కాపాడటం పర్యావరణ సమతుల్యంలో భాగమేనని, భయపడకుండా గమనిస్తూ తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పాతకొత్తగూడెం నాలుగో వార్డులో, రామవరం ఎస్‌సీబీ నగర్ 6వ వార్డులో, కూలీలైన్ 24వ వార్డులో, లక్ష్మీదేవిపల్లిలో పట్టిన నాలుగు తాచు పాములను, రక్తపింజర పలు రకాల జాతుల పాములు విడిచిపెట్టినట్లు చెప్పారు.

# ఆటోనగనర్ సభ్యులు బ్యాంకుఖాతాలు కలిగి ఉండాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు ఆటోనగర్ ఆల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని బ్యాంకు ఖాతాల వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ కట్ల కోటయ్య, ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఆటోనగర్ కార్యాలయంలో ఆటోనగర్ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో ధనరత్న కార్యక్రమంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముందుగా బ్యాంకు ఖాతాను కలిగి ఉండటం వల్ల కలిగే ఉపయోగాలను విభూతి బ్రదర్స్ చిరంజీవి, శ్రీనివాసరాజులచే కళారూపంగా జానపదగేయాలు, మ్యాజిక్, హాస్యచలోక్తులతో అందరినీ ఆలోజింప చేశారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా, సురక్షభీమా ఖాతాలను తప్పక చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో అనూహ్యంగా వస్తున్న అనారోగ్యాలు, జబ్బుల వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తప్పక ప్రతి ఒక్కరూ ఇన్సురెన్స్‌ను చేయించుకోవాలని తెలిపారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా గ్రామీణ వికాస్ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం వల్ల ఎక్కువ వడ్డీ వస్తుందని అన్నారు. గ్రామీణ వికాస్ బ్యాంకులో ఖాతాలను కలిగి ఉండటం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ధనరత్న కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆటోనగర్ సభ్యులందరూ తప్పని సరిగా బ్యాంకు ఖాతాలను తెరవడంతో పాటుగా ప్రమాదభీమను చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లైఫ్ ఇన్సురెన్స్ ఏరియా మేనేజర్ పుట్ట కిషోర్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ బెజ్జంకి కృష్ణకుమార్ బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో లక్ష్యాన్ని అధిగమిస్తున్న జేకే5



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగని ఉద్యోగులు, అధికారులు రక్షణతో కూడిన ఉత్పత్తిని లక్ష్యం కంటే అధికంగా సాధిస్తూ సింగరేణిలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఏరియాలోని జేకే-5, ఏరియా స్టోర్స్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం జీఎంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ దేశంలోనే జేకే ఉపరితలగని ఉత్తమ గనిగా ఫైవ్‌స్టార్ రేటింగ్‌ను సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. గనిని అన్ని విధాల అగ్రగామిగా నిలుపుతున్న అధికారులను, ఉద్యోగులను అభినందించారు. భవిష్యత్తులో సైతం అధికారులు, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించాలని అన్నారు.
జేకే కార్మిక వాడలో నీటి సమస్యను పరిష్కరించామని, అదే విధంగా నిర్వాసిత కాలనీ వాసులకు తాగు నీటి కష్టాలు లేకుండా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావు, డజీఎం పర్సనల్ జీవి. మోహన్‌రావు, గని మేనేజర్ పూర్ణచందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, పీవో చిన్నయ్య, నాగేశ్వర్‌రావు, సుధాకర్, యూనియన్ నాయకులు సారయ్య, మహబూబ్, రమేశ్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలు నాకు అనవసరం



**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

*దమ్మపేట, నవంబర్ 26 ప్రభాతవార్త:*

ప్రతిపక్షాల విమర్శలు నాకు అనవసరం అని నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా గండుగులపల్లి, మొద్దులగూడెం, దమ్మపేట, మందలపల్లి గ్రామాల్లో పలు సిసి రోడ్లును, గ్రావెల్ రోడ్‌లను ప్రారంభించారు. అనంతరం మందలపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి బోనస్, మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఆరోగ్యశ్రీ రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంపు లాంటి పథకాలు ప్రభుత్వం అమలు చేసిదని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను దమ్మపేట మండలానికి ఇచ్చిన హామీల్లో భాగంగా హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానని అన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో మినీ స్టేడియం నిర్మాణం, అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీకి మార్పు తీసుకొస్తానని, గ్రామాల్లో అంతర్గత డ్రైనేజీ నిర్మాణం చేపడతానని, సిసి రోడ్లు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. వర్షాకాలం సమయంలో దమ్మపేట హెడ క్వార్టర్స్‌లోని షాదీఖానా పరిసర ప్రాంతాల ముంపునకు గురౌతున్నాయని త్వరలో అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపడతానని అన్నారు. త్వరలోనే తన సంవత్సర ప్రగతి నవేదికను వెల్లడిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతిపక్ష నాయకులు నియోజకవర్గంలో తనపై విమర్శలు చేస్తున్నారని ఆ విమర్శలను తాను పట్టించుకోను అని నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ఇజిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అశ్వారావుపేట లో డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



*దమ్మపేట ,ఏజెన్సీ, నవంబర్ 26 ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అతిపెద్ద ఏజెన్సీ ప్రాంతం అయినా అశ్వారావుపేట లో విద్యుత్ డివిజనల్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని దమ్మపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని నాగుపల్లి రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో అగ్రికల్చర్, వరి సాగు, నర్సరీలకు కోతలు లేని విద్యుత్ అందించేందుకు అధికారులు నియోజకవర్గంలో అందుబాటులో ఉండాలని డివిజనల్ ఇంజనీర్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. కార్యాలయం ఏర్పాటుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని రైతులు కలిసి కోరతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతులు కాసగాని ప్రసాద్, ఎస్.కె షాకీర్ ,ఇంటిక శాంతి బాబు, మడకం రాజేష్, ఎస్ కె. మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బల్లలును పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

*సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గంగారం గ్రామం లో పలు వీధులలో పిల్లలు పెద్దలు వయసు పైబడిన వారి కిసైతం కొద్దిసేపు విశ్రాంతి తీర్చుకోవటానికి సిమెంట్ బల్లలు దాదాపు 350 పైగా గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకట్రామిరెడ్డి ( చిట్టి నాయన) కుమారుడు వ్యాపారవేత్త విద్యావేత్త దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) సొంత డబ్బులు పెట్టి ఈ సిమెంట్ బళ్ల లను ఏర్పాటు చేశారు గంగారంలోని కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో సైతం మధుమోహన్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సిమెంట్ బళ్లను ఏర్పాటు చేయడం జరిగింది ఇవే కాకుండా గ్రామంలో కోట్లాది రూపాయల ప్రజలకు అవసరమైన పనులు చేస్తూ వస్తున్నారు ఆయన అభివృద్ధిని చూడలేని కొందరు ప్రజల కోసం సమకూర్చిన ఈ సిమెంట్ బాలలను దొంగసాటుగా రాత్రిపూట రెండు బళ్లను ధ్వంసం చేశారని ఇలాంటి పరిణామాలు ఈ ప్రాంతంలో జరగటం ఇదే తొలిసారి అని మధుమోహన్ రెడ్డి అనుచరులు కే చెన్నకేశవరావు అప్పారావు రమేష్ తదితరులు సిమెంట్ బల్లలు ధ్వంసం చేసిన చిత్రాల తో సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు గంగారం చింతలచెరువు కట్టమీద ఏర్పాటుచేసిన ఒక సిమెంట్ బళ్లను కొందరు దుండగులు కిందకి దొర్లించి ధ్వంసం చేశారు మరొక బలం సైతం పగలగొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారుఇలాంటి తప్పుడు పనులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు పనులు చేసే వారి కి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మధు మోహన్ రెడ్డి సన్నిహితులు పేర్కొన్నారు

## గౌ రి గూడెంలో జిపి బిల్డింగ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాత్ వార్త*



సత్తుపల్లి మండలం గౌరి గూడెం పంచాయతీలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం భూమి పూజ చేశారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే ఈ పంచాయతీ బిల్డింగు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే సూచించారు గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ప్రజలు మెచ్చే విధంగా కొనసాగుతుందని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు దశలవారీగా ప్రభుత్వం ప్రజలకు నెరవేరుతుందని ఆమె అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరించాలని ప్రభుత్వ పథకాలను నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సందర్భంగా ఎమ్మెల్యే కోరారు జిల్లాలోని ముగ్గురు మంత్రులైన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ సర్పంచి మందపాటి ముత్తారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగాది చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగా నరసింహారావు కమల్ భాష ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు ఎం పి ఓ టి కృష్ణ గ్రామస్తులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గా వాసం రాణి నియామకం



*దమ్మపేట రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గా పట్వారి గూడెం గ్రామానికి చెందిన వాసం రాణి పేరును పూర్తి స్థాయిలో ఖరారు చేసినట్లు, ఈమేరకు అధికారికంగా ఉత్తర్వులు అందినట్లు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. ఇప్పటి వరకు 2018 తర్వాత ఈ మార్కెట్ యార్డుకు ఇప్పటివరకు చైర్మన్ లేక పోవడం రైతులకు ఇబ్బందికరంగా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పాలనలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వాసం శ్రీనివాసరావు సతీమణికి ఈ నామినేటెడ్ పదవి దక్కడం హర్షించదగిన విషయమని పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. ఐతే నూతన కమిటీ ప్రమాణ స్వీకారం తేదీని ఖరారు చేసిన తదుపరి నుండి పూర్తి స్థాయిలో పదవీభాద్యతలను అప్పగించడం జరుగుతుందని ఎంఎల్ఏ స్పష్టం చేశారు. ఈ మేరకు నూతన చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను కూడా నియమించినట్లు తెలుస్తుంది. వైస్ చైర్మన్ పదవిని ములకలపల్లి మండలం నుండి కణితి సత్యనారాయణ కు కేటాయించారు. పాలకవర్గ సభ్యులుగా మేయబోయిన లక్ష్మీ,సోయం రాములు,చిప్పల బాబురెడ్డి,వగ్గెల ధనలక్ష్మీ,బుద్దా రాజు,జర్పాల తులసీరామ్,గుండె సుజాత,కునుసోతు లింగయ్య,పట్టెల నాగరాజు,బింగి శేషగిరి,పసుమర్తి ముక్తేశ్వరరావు,శీమకుర్తి శివ ప్రసాద్ మొత్తం 12 మంది సభ్యులను నియమించుకోవడం జరిగింది.ఎన్నికైన నూతన పాలకమండలికి పలువురు నాయకులు, మంత్రులు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంధి శుభాకాంక్షలు తెలిపారు.

## నివేదికల కంప్యూటరీకరణ వేగవంతం పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

*మధిర నవంబర్ 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక స్థానికత సమ గ్ర గణన సమాచార కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ ప్రక్రియ ను ఆమె పరివేక్షించారు. అలాగే త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియను పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా మరిన్ని కంప్యూటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబం నుండి సేకరించిన సమాచారం పూర్తిస్థాయిలో పారదర్శకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. అదనపు కలెక్టర్ సూచనలు ఆదేశాల మేరకు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పట్టణంలోని కళాశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో కంప్యూటర్ ల్యాబ్ లలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని నిర్ణయించి ఆ మేరకు పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ల్యాబ్ లను పరిశీలించారు. ఇదిలా ఉండగా,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన కార్యక్రమానికి సంబంధించి సేకరించిన సమాచారాన్ని అధికారుల సమక్షంలో కంప్యూటరీకరిస్తున్న. పట్టణానికి చెందిన రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించారు. మండల కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి కిషోర్, సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు, మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ ఏలూరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పరిశీలించారు. కుటుంబాల నుంచి సేకరించిన నివేదికలను అత్యంత గోప్యంగా ఆన్లైన్ చేయాలని నాయకులు అధికారులను కోరారు.

# అంతర్గత సీసీ రోడ్డుకు,అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన



*కారేపల్లి,నవంబర్ 26 ప్రభాతవా*

ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు,అంగన్వాడి భవన నిర్మాణానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు.ముందుగా 14 లక్షల వ్యయంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం 12 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లక్షల రూపాయల వ్యయంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నేడు అన్ని నియోజకవర్గాల్లో శంకుస్థాపన కార్యక్రమాలు జరగడం కాంగ్రెస్ పరిపాలన దక్షతకు నిదర్శనం అని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు నాలుగు దఫాలుగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి,ఇచ్చిన డబ్బులు వడ్డీకి సరిపోక అసలుకి జమ కాక బ్యాంకర్లు రైతులకు నోటీసు ఇచ్చిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రస్తుపరిస్థితుల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15వ తారీకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ 18 వేల కోట్ల రూపాయలను రైతుల పేరిట బ్యాంకుల ఖాతాలో జమ చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తరుగు లేకుండా వరికి 2320 రూపాయల మద్దతు ధర కల్పిస్తూ.. 500 రూపాయల బోనస్ ని కలిపస్తూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని ధరణి తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత విద్యుత్తు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని,గిరిజనులకు పోడుపట్టాలను సైతం అందజేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ఎంపీడీవో సురేందర్,ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్,ఎంఈఓ జయరాజు,మండల స్పెషల్ ఆఫీసర్ గంగాధర్,డిఈ కరుణాకర్ రెడ్డి,ఏ ఈ అఖిల్,ఆర్ ఐ జార్జ్,విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి,ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రాధమ్మ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,నాయకులు రామ్మూర్తి నాయక్,ఇమ్మడి తిరుపతిరావు,మెదరి టోనీ, సురేందర్ మనియార్,మల్లెల నాగేశ్వరరావు, బానోతు దేవుళ్ళ నాయక్,కురుసం సత్యనారాయణ, గూగులోత్ శ్రీను నాయక్,భీముడు, కడియాల సుధాకర్, స్థానిక మాజీ సర్పంచ్ ,విష్ణువర్ధన్ రెడ్డి, భీముడు,హీరాలాల్, వినోద్,వస్రాం,రమేష్, ఎస్ కే సైదులు,గుత్తేదారి తోటకూరి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు రెండు రజత పతకాలు



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 23,24వ తేదీన హైదరాబాదులోని లాలాగూడ మిక్స్డ్ రైల్వే స్కూల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో అండర్ 14 విభాగంలో 30 32 వెయిట్ కేటగిరిలో కొత్తగూడెం కి చెందిన ఆర్.గణేష్ రజత పతకం సాధించగా, 4850 కేజీల వెయిట్ కేటగిరి లో కే.అరుణ్ కృష్ణ రజత పతకం సాధించి సత్తా చాటారు. మంగళవారం ఐడిఓసి లోని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి పరంధామ రెడ్డి లు గణేష్ అరుణ్ కృష్ణ లను అభినందించారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ ఆర్. శ్రీనివాస్, సీనియర్ బాక్సింగ్ ప్లేయర్ మురారిలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## సమాజం మార్పు కోసం కొట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ - 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 5,6 తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో మహాసభల జయప్రదంకై ఆహ్వానసంఘాన్ని ఏర్పాటు చేసారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నలంద విద్యాసంస్థల అధినేత ఎంవిఎస్ చౌదరి ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం కొట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. దేశంలో శాస్త్రీయ విద్యావిధానం కోసం, విద్యారంగంలో వస్తున్న తిరోగమన భావాజాలం పైన ఎల్లప్పుడూ అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. దేశంలో విద్యారంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఎస్ఎఫ్ఐ బాటలో విద్యార్థులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.వసతి గృహాల్లో విద్యార్థుల చావుకు ప్రభుత్వమే కారణంటి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శితెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సంస్థలను పరిష్కారం చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ రాష్ట్ర నాయకులు అనురాధ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాళంగి హరికృష్ణ, యుటిఎఫ్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు ,శ్రీను,పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్, కేశ సందీప్, జమండ్లమూడి భవ్య, జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, సాగర్ పలువురు విద్యావేత్తలు, విద్యా సంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, మేధావులు, అభ్యుదయవాదులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు రాజ్యాంగం చదవాలి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కొత్తగూడెం ప్రతీ ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన బహుజనులకు మానవ హక్కులు నిరాకరించబడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే నేడు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లైన బహుజనులకు మాత్రమే కాకుండా అగ్ర కులాలలోని పేదలకు,మహిళలకు కూడా హక్కులు కల్పించబడ్డాయని,ఉదాహరణకు విద్యా హక్కు,స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు,ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు,కొత్తగూడెం,పినపాక అసెంబ్లీల అధ్యక్షులు నాగుల రవికుమార్,పినపాక అసెంబ్లీ అధ్యక్షుడు పడమటి సత్య వరప్రసాద్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు పుల్లయ్య మృతి

*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు యరదేశి పుల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు పుల్లయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, రాసాల కనకయ్య, ఎడ్ల తిరుపతిరావు, పెదపాక మల్లేశ్వరరావు, భూక్య కృష్ణ, ఆదినారాయణ, షేక్.అబ్దుల్‌మజీద్, బీరెడ్డి యాకయ్య తదితరులు మృతుడు పుల్లయ్య భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు పుల్లయ్య కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ధరఖాస్తుల పరిష్కారానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి




*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం నేల కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న అనేక మంది లబ్దిదారుల సమస్యలు నేటికి పరిష్కారంకు నోచుకోలేదని ఆయన చెప్పారు. ధరఖాస్తులు చేసుకున్న సమయంలో తప్పులు దొర్లడం, సాంకేతిక కారణాలు వంటి సమస్యలతో ధరఖాస్తులు సవరించేందుకు స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో అవకాశం లేకపోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. మండల వ్యాప్తంగా 157 మంది గ్యాస్ సబ్సిడి లబ్దిదారులు, 536 మంది ఉచిత కరెంట్ బిల్లు లబ్దిదారులు మొత్తం 723 మంది లబ్దిదారుల సమస్యలు నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అమలు కాని సమస్యలతో పాటు ఇంకా రేషన్‌కార్డులు రానివారు, పించెన్‌లు అందని వారు, వేలాది మంది ఉన్నారని ఆయన చెప్పారు. మండల వ్యాప్తంగా అర్హత కల్గిన లబ్దిదారులు తమ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ పరిస్దితులలో ప్రభుత్వం విజయోత్సవ కార్యక్రమాలు జరపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సమస్యల పరిష్కరించని సంబరాలు ఎవరి కోసమన్నారు. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు, ౦ రచ్చ నర్సింహారావు, ఏటుకూరి రామారావు, బెల్లం లక్ష్మి, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పకడ్బంధీగా నిర్వహించాలి

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:*

విద్యార్థులు అభ్యసనాసామర్థ్యాలు అంచనా వేయుటకు గాను డిసెంబర్ 4న నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి అమృతలూరి నాగ రాజశేఖర్ సూచించారు. మంగళవారం స్థానిక బిఇడి కళాశాలలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లకు పరీక్ష నిర్వహణ, ఓఎంఆర్ పూర్తి చేసే విధానం వంటి వాటిపై శిక్షణ అందించారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు అభ్యసనాసామర్థ్యాల అంచనా నిర్వహించబడుతుందని దీని దా ్వరా జాతీయ విద్య ప్రణాళిక 2020కి అనుగుణంగా వివిధ స్థాయిలలో విద్యార్థుల ప్రగతిని అంచనా వేయనున్నారని అన్నారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా మూల్యాంకనాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ పి ప్రసాదరావు, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, ఐఇఆర్‌పి రామారావు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

## రూ. 1.50 కోట్ల పనులకు శంకుస్థాపనలు

*తల్లాడ, నవంబర్ 26, ప్రభాతవార్త*

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలానికి వేంచేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు



నారయ్య బంజర్, పినపాక గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. ఈజీఎస్ నుండి ఒక్కొక్కరు



కోళ్ళఫామ్ షెడ్డు నిర్మాణానికి రూ. 3 లక్షలు మంజూరు కాగా వాటిని ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడంలో సఫలీకృతమైందని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు ఊపందుకున్నాయని వివరించారు. ఈ సందర్భంగా నారయ్య బంజర్‌లో భూక్యా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, పినపాకలో గుర్రం శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను



సన్మానించారు. పినపాకలో ఓ వికలాంగుడితో ఎమ్మెల్యే ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, ఏపిఓ కోటయ్య, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, గుర్రం శ్రీను, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు,కటిక కిరణ్ పోట్రు శరత్, మూకర ప్రసాద్, కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో "దళారీ ముఠా" లారీని పట్టుకున్న ఏఎంసీ చైర్మన్

## లారీలో ధాన్యం రాత్రికి రాత్రి మాయం

### చైర్మన్ ఫిర్యాదుతో విచారణకు వచ్చిన ఏపీడి

*సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త*

ఆరుగాలం శ్రమ టోడ్జి కష్టపడి పండించిన రైతులకు శ్రమకు తగ్గ ప్రతిఫలం కల్పించాలని దళారీల బారిన పడకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గ్రామాల్లో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వాలు రైతులకు చేయలేని వి ఈ ప్రభుత్వం సన్నాలు ధాన్యం క్వింటాకు 2320 రూపాయలతో పాటు అదనంగా సన్నాలు కింటాకు రూ 500 రూపాయలు బోనస్ గా నేరుగా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది ఇన్ని సదుపాయాలు రైతులకు కల్పిస్తుంటే ధాన్యం కేంద్రాల్లోకి దళారి ముఠా ఐకెపి సిబ్బంది అండదండలతో జొరబడి రైతులు దగ్గర తక్కువ రేటుకు కొని అట్టి ధాన్యాన్ని తిరిగి రైతుల బినామీ పేర్లతో ఈ కేంద్రాలకే అమ్ముతున్న దళారీ ముఠా గుట్టు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చేతికి చిక్కింది వివరాల్లోకెళ్తే ఏంసూరు మండలంలోని దుద్దుపూడి గ్రామానికి చెందిన రైతు తన ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో



పండిన 400 బస్తాలు ధాన్యాన్ని బస్తారు 1600 రూపాయలు చొప్పున దళారి ముఠాకు అమ్మటం జరిగింది ఈ ధాన్యాన్ని దళారీ ముఠా భీమవరం ఐకెపి కేంద్రానికి ప్రభుత్వ గన్ని వ్యాగులతో నింపి బినామీ రైతు పేరుతో ఎక్రయించడానికి సిద్ధమైంది ఇలా ఈ తంతు ఐకెపి వారి అండదండలతో పెద్ద ఎత్తున లారీల్లు దళారీలు నిత్యం తిరిగి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలకే విక్రయించి బినామీ రైతులు పేరుతో ఒక్కో బస్తాకు బోనస్ 500 రూపాయలతో పాటు రూ1200 రూపాయలు చొప్పున బస్తాకు దళారి ముఠా సొమ్ము చేసుకుంటున్నారని ఈ ముఠా అక్రమాలను అరికట్టాలని ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబుకు కొందరు రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ ఫిర్యాదు మేరకు ఏఎంసీ చైర్మన్ సోమవారం రాత్రి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించగా దళారి ముఠా లారీలో దాన్యాన్ని లోడ్ చేసుకొని భీమవరం సదాశివుని పాలెం గ్రామాల మధ్యలో వస్తుండగా లారీని అనుమతులు అడగ్గా డ్రైవర్ నుండి సరైన సమాధానం రాకపోవడంతో అట్టి లారీని ఏంసూరు ఏపిఎం శ్రీనివాస్ కు సీసీలకు లారీని స్వాధీనం చేయడం జరిగింది ఈ విషయం ఖమ్మం ఐకెపి అధికారులకు ఏఎంసీ చైర్మన్ ఆనంద్ బాబు సమాచారం అందివ్వడం జరిగింది ఖమ్మంఏపీ డి నూరుద్దీన్ జరిగిన సంఘటన ప్రదేశం వద్దకు మంగళవారం వచ్చి విచారణ చేపట్టారు విచారణ చేపట్టారు ఏపీఎం వివరణ ఏంసూరు మండలం లోని ఐకెపి కేంద్రాల్లో దళారీ ముఠా అక్రమ ధాన్యం కొనుగోలు విషయం పట్టుకున్న లారీ విషయం గురించి ప్రభాతవార్త మంగళవారం ఏటీఎం శ్రీనివాసులు వివరణ అడగ్గా చైర్మన్ ఆపిన లారీలోని ధాన్యం సోమవారం రాత్రి 1:00 సమయంలో రైతులు వచ్చి వారి ధాన్యాన్ని తీసుకెళ్లారని ఈ విషయం మాకు తెల్లారిన తర్వాత తెలిసిందని ఆయన అన్నాడు ప్రభుత్వం ఐకెపి కేంద్రాలకుఅందించే గన్ని బ్యాగులు దళారి ముఠా చేతికి ఎలా వచ్చాయి ఈ సంచులు సహకరించడంలో ఐకెపి లోని ఒక ఉద్యోగి పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్నాయి

# కౌలు పేరుతో గిరిజనులకు ఎగనామం పెట్టిన "మాజీ ఎంపీటీసీ"

## ఆరేళ్లుగా గిరిజనులకు చెల్లించని కౌలు బకాయిలు పోలీసులకు ఫిర్యాదు చేసిన గిరిజనులు

*సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో గతంలో ప్రభుత్వం గిరిజనులకు ఉమ్మడిగా ఉచితంగా సాగుకుఇచ్చిన వ్యవసాయ భూముల్లో ఓ గిరిజనేతరుడు జొరబడి గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్న వైనం మంగళవారం పోలీసులకు తెలియజేయడం జరిగింది ఫిర్యాదులోని ఈ విధంగా ఉన్నాయి మండల పరిధిలోని గంగారం గ్రామంలో సర్వేనెంబర్ 40 లో పై సొసైటీ పేరుతో గిరిజనుల 50 మందికి 125 ఎకరాలు భూమిని నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయసర్దార్ జలగంవెంగళరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి భూములో పైన తెలిపిన 50 మంది గిరిజనులు సొసైటీ సభ్యులుగా ఏర్పడగా ఒక్కొక్కరికి రెండు



ఎకరాలు రెండున్నర చొప్పున ఆనాడు ప్రభుత్వం ఇవ్వటం జరిగింది ఇట్టి భూముల్లోకి కౌలు పేరుతో మాజీ ఎంపీటీసీ పిడుగు సత్యనారాయణ గిరిజనులు గ్రూపులుగా చేసి ఒక వర్గానికి కౌలు డబ్బులు ఇచ్చి మిగతా వర్గానికి మొండి చెయ్యి చూపిస్తూ గత ఆరేళ్లు నుంచి కాలం ఎల్లదీస్తున్నాడని గిరిజనులు మంగళవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది ఎకరం కవులు ఏడాదికి 28 వేల రూపాయలు చొప్పున 70 ఎకరాల్లో మాజీ ఎంపీటీసీ పిడుగు సత్యనారాయణ చెరుకు తోటలో సాగు చేస్తున్నాడని తమకు రావలసిన కవులు డబ్బులు విషయం 20 మంది గిరిజనులు అడుగుతున్నప్పటికీ అదిగో ఇదిగో అంటూ కాలం వెల్లదీస్తున్నాడని గిరిజనుల ఫిర్యాదుల పేర్కొన్నారు దీనికి అంతటికి మాలోకొంతమంది లను ఒక వర్గాన్ని తన వెంట పెట్టుకొని మా గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని మాజీ ఎంపీటీసీ పెట్టుకున్నారని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు ఆ గిరిజన లను అడ్డుపెట్టుకొని మా భూములు సాగు చేసుకుని మా కూ అన్యాయం చేస్తున్న మాజీ ఎంపిటిసి పై విచారణ జరిపి చేతికొచ్చిన చెరుకు తోట పొలాన్ని మా కవుల డబ్బులు అందించిన తర్వాతనే అట్టి తోట పల సాయాన్ని ఆయన పొందే విధంగా చర్యలుతీసుకోవాలని గిరిజనులు నాగవేణి రాజారావు వెంకట్రావు రామకృష్ణ కోర్స మహాలక్ష్మి చలమారావు వంకా గోపాలరావు తదితరులు ఫిర్యాదులో పేర్కొన్నారు గిరిజన సొసైటీగా ఎన్నిక జరక్కుండా ఉండటం వల్ల ఈ భూవివాదం జరుగుతుందని డిసిఓ సకాలంలో గిరిజన సొసైటీ ఎన్నికలు జరిపి గిరిజనుల ఉమ్మడి ఆస్తిని గొడవలు లేకుండా సరిచేయాలని గిరిజనులు కోరుతున్నారు




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## లగచర ఘటనలో అమాయక లంబాడీలను బలి పశువు చేస్తున్న బీఆర్ఎస్

*కల్లూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కల్లూరులో లంబాడీ హక్కుల పోరాట సమితి కల్లూరు మండల అధ్యక్షుడు బాణోత్ నందా నాయక్‌ను పోలీస్‌లు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బాణోత్ నందా నాయక్ మాట్లాడుతూ ఈ రోజు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్ నాయక్ మరియు రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్ పిలుపు మేరకు కొడంగల్ నియోజకవర్గ లగచర్ల తండా బయలుదేరి వెళుతున్న లంబాడి హక్కుల పోరాట సమితి కల్లూరు మండల అధ్యక్షుడు నందా నాయక్‌ను, గిరిజన నాయకులు రామారావు నాయక్, రామకృష్ణలను హౌస్ అరెస్ట్ చేసి, కల్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఒక విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి మమ్మల్ని అరెస్ట్ చేయడం కాదు. కొడంగల్ నియోజకవర్గం లగచర తండా లంబాడి ప్రజలను బేషరతుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌పై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారినైనా శిక్షించాలని వారు కోరారు. ఈ గొడవకు కారణమైన కేటీఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్‌రెడ్డిని సురేష్‌తో పాటు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావును వెంటనే అరెస్టు చేసి, గిరిజనులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సత్తుపల్లి డివిజన్ సీపీఎం కార్యదర్శిగా శీలం సత్యనారాయణరెడ్డి

*తల్లాడ, నవంబర్ 26, ప్రభాతవార్త*



సత్తుపల్లి డివిజన్ సీపీఎం కార్యదర్శిగా కుర్నవల్లికి చెందిన శీలం సత్యనారాయణరెడ్డి ఎంపికయ్యారు. మంగళవారం పెనుబల్లిలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో సత్యనారాయణరెడ్డిని ఐదు మండలాల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సత్యనారాయణరెడ్డి డివైఎఫ్ఐ డివిజన్,జిల్లా కమిటీలో పనిచేయడంతో పాటు సిపిఎం పార్టీ తల్లాడ మండల కార్యదర్శిగా మూడు సార్లు పనిచేశారు. ఆయన సతీమణి ఫకీరమ్మ కూడా మొదటి నుండి పార్టీకి విధేయురాలిగా పనిచేయడంతో పాటు మహిళా సంఘం మండల అధ్యక్షురాలిగా డివిజన్ కమిటిలో చురుగ్గా పనిచేశారు. మొదటి నుంచి సిపిఎం పార్టీకి విధేయుడిగా ఉండటంతో పాటు సిపిఎం సిద్ధాంతాల కోసం ఆకర్షితులై రెండు దశాబ్దాల కాలం నుండి సిపిఎం పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డిని పలువురు అభినందించారు.

## దేవాలయం నిర్మాణానికి విరాళం శంకు చక్రాలు ఆభరణాలకు 50 వేలు విరాళం ఇచ్చిన దాతలు

*సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాత వార్త*



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి ఏడవ లైన్లో నిర్మాణం లో ఉ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చూసి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు గంగారం వాస్తవ్యులు మందపాటి ప్రసాద్ రెడ్డి శ్రీమతి వెంకట్రావమ్మ పేరున కుమారులు బుచ్చిరెడ్డి అనూష, చి:చరణ్ కుమార్ రెడ్డి, చి:ఈశ్వర్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి వాసంతి చి:నిహితారెడ్డి, చి:లాస్యా రెడ్డి కుటుంబ సభ్యులు స్వామి వారికి పంచలోహ కిరీటం మరియు శంకు చక్రాలు ఆభరణాలు నిమిత్తం 50,211రూ.లు విరాళం సమర్పించారు వారిని వారి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ... ట్రస్టు సభ్యులు దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, సోమిశెట్టి శ్రీధర్ చైర్మన్, ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, రాగాల చంద్రారెడ్డి శాశ్వత చైర్మన్, రాగాల రమేష్ రెడ్డి కోశాధికారి కార్యక్రమంలో పాల్గొని దాతలను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది

## ఓటరు జాబితాపై అభ్యంతరాలపట్ల అధికారుల సమీక్ష



**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**

ఉపాధిహామీ పనులు అవసం మేరకు ప్రారంభించుకుని పనులు నడిపించాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డీఎల్‌పీవో రాంబాబు అన్నారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో రాంచందర్‌రావులతో కలిసి వారు పర్యటించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధ్యమైనంతమేర అవసరానికి తగినట్లుగా ఉపాధి పనులు ప్రారంభించకోవాని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు లిస్టు అభ్యంతరాల కోసం ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల మీటింగ్‌లో పాల్గొన్నారు. ఓటరు లిస్టుపై ఉన్న సందేహాలు, కొత్తఓట్ల చేరిక, తొలగింపులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఆశాలత, డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో రాంచందర్‌రావు, ఈసీ కరుణ, పంచాయతీ కార్యదర్శి నీరజ, టెక్నికల్ అసిస్టెంట్ హరినాయక్, ఫీల్డ్ అసిస్టెంట్‌తారాచంద్ పాల్గొన్నారు.

## మాదిగల ఐక్యవేదిక ఆత్మీయసమ్మేళనం' కరపత్రం ఆవిష్కరణ



**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**

పాలేరు నియోజకవర్గస్థాయి మాదిగల ఐక్యవేదిక ఆత్మీయసమ్మేళనం విజయవంతం చేయాలని దళిత, బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ కోరారు. మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలో ఆయన మాదిగల ఐక్యవేదిక ఆత్మీయసమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబర్ 8వతేదీన కూసుమంచి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమ్మేళనానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశిం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ దేశంలో దాదాపు 25శాతం కలిగిన ఉన్న మాదిగలు నేటికీ అట్టడుగునే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో పురోగతి సాధించలేక పోయారని వివరించారు. దీనికి ముఖ్యకారణం మాదిగలలో ఐక్యత లేకపోవడమే అన్నారు. అనైక్యత వల్లే నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి అందుకోలేక పోతున్నామని అన్నారు. మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా పటిష్ఠంగా ఉండాలంటే ఎస్సీ రిజర్వేషన్లు అమలయితేనే అది సాధ్యమవుతుందని తెలిపారు. అందుకోసం రిజర్వేషన్ల సాధనే మాదిగల అంతమ లక్ష్యం అన్నారు. అనంతరం గోపి సుందర్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మాదిగల ఐక్యవేదిక ఆత్మీయసమ్మేళనం ముఖ్య ఉద్దేశం కూడా రిజర్వేషన్ల అమలుకోసం మాదిగలను మరో పోరాటానికి సమాయత్తం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కనకం గోపాల్, కందుకూరి నాగన్న, చెరుకుపల్లి ఉపేందర్, నలగాటి నరేష్, గోపి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని అంబేద్కర్ ఐడియాలజిస్ట్ పెదపాక వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం భైరవునిపల్లి గ్రామం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పలువురు అంబేద్కర్ ఐడియాజిస్ట్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఐడియాలజిస్ట్‌లు మరికంటి రమేష్, గండు సైదులు, మాతంగి రత్నం, గోపి, ఉప్పలయ్య, రాజా, కంచర్ల వెంకటేవ్వర్లు, ముత్తయ్య, సత్యం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళకు ఆహ్వానం

### విగ్రహ ప్రతిష్ఠకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసిన పెరికసింగారం గ్రామస్తులు



**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో డిసెంబర్ 13,14న జరిగే గంగమ్మ, ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠకు హాజరుకావాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని గ్రామస్తులు హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం గ్రామస్తులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు సంద్ర బజార్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అందుకు కందాళ తప్పకుండా హాజరు అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ, బొక్క వెంకట్ నరసింహారెడ్డి, బైరిశెట్టి శ్రీనివాసరావు, తిక్కినేని ఉపేందర్, దొంగరి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## వ్యాపారులు నిబంధనలు పాటించాలి..: ఏడీఏ





**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**

మండలంలోని పురుగుమందుల, ఎరువుల, విత్తన వ్యాపారులు నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని, లేనియడల ఇబ్బందుల పాలవుతారని ఏడీఏ సరిత అన్నారు. మంగళవారం కూసుమంచి రైతువేదిక నందు డీలర్లు, యజమానుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డీలర్లు అందరూ విత్తనచట్టం, పురుగుమందుల చట్టం, ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ వంటి చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కషాపులో తప్పనిసరిగా లైసెన్సులను నోటీసు బోర్డులో కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. స్టాకు బోర్డు, ధరల పట్టిక ప్రదర్శించాలని, స్టాకు రిజిస్టర్‌ను విధిగా రోజువవారీగా అప్డేట్ చేయాలని, లైసెన్స్ నందు పీసీలు, ఓ ఫాంలు జతపరచుకోవాలని పీవోఎస్ మెషిన్‌లో ఉన్నటువంటి బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ సమానంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లు సమాచారం వస్తే వారిపై సంబంధిత చట్టం ప్రకారం చర్యలు తతీసుకకుంటామని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి జీవోటీ రిపోర్ట్స్,విత్తన తయారీదారు లైసెన్స్, సోర్స్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో రామడుగు వాణి, టెక్నికల్ ఏవో అరుణ, మండల పురుగుమందు దుకాణదారులు, డీలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వస్తువుల వితరణ

**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంత్రి పొంగులేటి చొరవతో కొన్ని వస్తువులు వితరణగా అందజేశారు. కంప్యూటర్లు, టేబుల్, బీరువా, ఫర్నీచర్ తదితర వస్తువులు కొరత ఉన్నట్లుగా గతంలో మంత్రికి విన్నవించగా స్పందించిన మంత్రి పొంగులేటి వెంటనే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డిని ఆదేశించారు. దీంతో మంగళవారం క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రెడ్డి వస్తు సామగ్రిని కళాశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా తుంబూరి మాట్లాడుతు విద్యార్థులకు ఏ లోటు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## 30వ తేదీ వరకు కొత్త ఓటర్‌ల నమోదు కొనసాగుతుంది



**నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:**

ఈ నెల 30వ తేదీ వరకు కొత్త ఓటర్‌ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య వెల్లడించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్‌ల ఓట్లు అన్ని ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిద గ్రామాలలో ఎంత మంది కొత్త ఓటర్‌లుగా నమోదైన వివరాలను ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల నాయకుల పలు సందేహాలకు ఆయన సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల టిడిపి కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, సిపిఐఎంఎల్ నాయకుడు పగిడికత్తుల రామదాసు, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



**నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ దినోత్సవంను, జాతీయ న్యాయ దినోత్సవంను పురస్కరించుకుని అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చెన్నారం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్దులకు నోట్‌బుక్స్, విద్యాసామాగ్రి ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి, చెన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటి రామరావు, బూర సైదారావుగౌడ్, జూపాడి పాల్, తోళ్ళ వీరస్వామి, మద్దెల విజయ్, రామరావు, తోళ్ళ సుధీర్, విద్యార్దినీ, విద్యార్దులు పాల్గొన్నారు.

## నేడు కూసుమంచి శివాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలకేంద్రంలోని పురాతన గణపేశ్వరాలయంలో బుధవారం (నేడు) ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించబడునని ఆలయ ఈవో కాముని శ్రీకాంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు దేవాలయంలో సంప్రదించాలని కోరారు.

# నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి : సీఎం రేవంత్ రెడ్డి

**సన్నాలకు బోనస్ అందిస్తున్నందున దొడ్డు ధాన్యం అందులో కల్వకుండా జాగ్రత్తలు పాటించాలి**

**సకాలంలో బియ్యం సరఫరా చేయని మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి**

**ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు**

**ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

*ఖమ్మం బ్యూరో నవంబర్26, ప్రభాత వార్త :*

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 202425 కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గొని సూచనలు చేశారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం దాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అకాల వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నిర్దిష్ట సమయంలో ధాన్యం సేకరణ పూర్తి కావాలని, సేకరించిన వాటికి చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. గతంలో లేని విధంగా విధంగా ఈసారి సన్నాలకు బోనస్ చెల్లిస్తున్నామని, దొడ్డు బియ్యం వచ్చి సన్నాలలో కలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లులకు పంపే సమయంలో ఏ రకం బియ్యం పంపిస్తున్నమో క్లారిటీ ఉండాలని, జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టి అధికారులకు ఇన్చార్జి లుగా బాధ్యతలు అప్పగించి సజావుగా ధాన్యం కొనుగోలు జరపాలని సూచించారు. ధాన్యం సరైన సమయంలో ఇవ్వని మిలర్ల పై అవసరమైతే సివిల్ సప్లై యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొడ్డు రకం బియ్యాన్ని సన్న రకంగా తారుమారు చేసే వారిపై, గతంలో తీసుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వకుండా, బ్యాంక్ గ్యారంటీ లు ఇవ్వని మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, వారి పై స్పష్టత తో ముందుకెళ్లాలని కలెక్టర్ లకు సూచించారు. నవంబర్ 30వ తారీఖున మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండుగ చేసుకుంటున్నామని, ఈలోగా గరిష్టంగా ధాన్యాన్ని సేకరించి, బోనస్, చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల సమస్య రాకుండా జాగ్రత్త పడాలని, ఇంచార్జి జిల్లా మంత్రులు తమకు కేటాయించిన ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు, కలెక్టర్ లతో సమన్వయం చేసుకొని ప్రతిరోజూ ఎప్పటి కప్పుడు రిపోర్ట్ లు తెప్పించుకొని పరిష్కరించాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్26:*

ప్రజా శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో రూ.20 లక్షల అంఛనా వ్యయంతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మాణంకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో నూతన




పంచాయతీ భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ అను నిత్య సమస్యల పరిష్కారం కోసం ఆహర్నిశలు పనిచేస్తానని అన్నారు. అనంతరం మొక్కలు నాటి వంద రోజుల పనులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు తహసీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామానుజవరం గ్రామంలో...**

మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. అంతర్గత రోడ్లు, కరెంట్ స్థంబాలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడిస సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలతో ప్రత్యేక సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్26:*

మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మణుగూరు ఎంపీ డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ఆథా రిటీ సూచనల మరకు సప్లమెంటరీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచా యతీ ఓటర్ల జాబీతానులను ఈ నెల 28న ప్రకటించడం కోసం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీలతో చర్చించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.



# నా భార్య స్ఫూర్తితో ఐఏఎస్ సాధించాను

**విద్యార్థులు ఉన్నత లక్షాలకు చేరుకోవాలి జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్**

**తల్లిదండ్రుల ప్రోత్సహంతో చదువులో రాణించాను**

**పోటీ ప్రపంచంలో ఎవరి తక్కువ కాకుండా విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి**

**విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం నవంబర్ 26, ప్రభాత వార్త:*

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని, దీనికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఉదాహరణ అని అన్నారు. ఆలోచన చిన్నగా ఉంటే మనం ఇక్కడే నిలిచిపోతామని, పిల్లలు పెద్ద, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు. తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని, పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని, సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చదువు కోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ద కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్ధంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, కె.పాపారావు, సాంబశివరావు, రవీంద్రనాథ్, హరి శ్రీనివాస్, సుధాకర్ రావు, ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలలో సైన్స్‌ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



*ములకలపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం ములకలపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సైన్స్‌ల్యాబ్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. ప్రజావిజయోత్సవాల సందర్భంగా మంగళవారం మండలంలో ములకలపల్లి, రామచంద్రాపురం పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జారె శంకుస్థాపన చేశారు. స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం మంజూరి చేసిన యూనిట్‌లను జారె ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11నెలల కాలంలో ములకలపల్లి మండలంలో చేసినటువంటి అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుకున్నాయని అన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే జారెను పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం

*ములకలపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గ్రామ పంచాయతీ ఓటర్ లిస్టుకు సంబంధించిన అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలో మొత్తం ఈనెల 19వ తేదీ నాటికి 27,632 మంది ఓటర్‌లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఏడు మరో 166 మందిని చేర్చడం జరిగిందని దీంతో మండల ఓటర్‌ల జాబితా 27,998గా తెలిపారు. ఓటర జాబితా విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దు చేయండి..

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

సింగరేణిలో కార్మికుల పెనాల్టీలను రద్దు చేయాలని టియుసిఐ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లిలోని హైటెక్ కాలనీ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు, శుభం అత్యవసరం కార్యక్రమం వల్ల డ్యూటీకి హాజరు కాకపోతే ఆప్సెంట్ గా పరిగణించాలనీ, సింగరేణిలో మాత్రం పెనాల్టీలు వేసి కాంట్రాక్టర్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. మొదటి రోజు ఒక మాస్టర్ రెండవ రోజు ఆబ్సెంట్ అయితే రెండు మాస్టర్లు మూడవరోజు ఆబ్సెంట్ అయితే మూడు మాస్టర్లకు వచ్చే పైసలు పెనాల్టీలు వేస్తున్నారని అన్నారు. ఇది అనాగరిక చర్య ,యూనియన్స్ నెత్తి నోరు కొట్టుకున్న ఈ పెనాల్టీలు రద్దు చేయడంలేదు. కార్మికులు ఈపెనాల్టీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు, ఈ పెనాల్టీల రద్దు విషయంలో జోక్యం చేసుకొని, రద్దుచేసే విధంగా కృషి చేయాలని కోరారు. కాంట్రాక్టుకార్మికుల జీతాల పెంపుదల విషయములో గవర్నమెంట్ బడ్జెట్ అవసరం లేదన్నారు. మీ నోటి మాట ద్వారా చెబితే చాలు అన్నారు. జీతాలు పెరగక సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని, రైల్వే సైడ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, లాభాలలో వాటాలో మిగిలిపోయిన కార్మికులకు 5 వేల రూపాయలు సోలార్ తదితర డిపార్ట్మెంట్ కార్మికులకు వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుకుల సుందర్,మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, కాంట్రాక్టు కార్మికుల నాయకులు షఫీ, శివ, బాలు ఉప్పయ్య నాగమణి ఎర్రమ్మ జ్యోతి శారద కౌసల్య రవి సూర్య భోజ్యా పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

*కారేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

సీసీఐ కొనగోలు కేంద్రంలో పత్తి అమ్ముకునే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఇల్లెందు వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పిలుపునిచ్చారు. కారేపల్లిలో గల సీసీఐ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొంత మంది దళారులు సీసీఐ కేంద్ర నిర్వహకులపై దాడులకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు నేరుగా తమ పంటను సీసీఐ కేంద్రంలో అమ్ముకోవాలన్నారు. ఈనెల 4వతేదీ నుండి కొనగోలులు ప్రారంభించగా ఇప్పటి వరకు 496 మంది రైతుల వద్ద నుండి 14వేల క్వింటాల పత్తిని కొనగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీ వరకు కొనగోలు చేసి రైతులందరి ఖాతాలలో డబ్బులు జమైనట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ కార్యధర్శి సుచిత్ర, నరేష్ తదితరులు ఉన్నారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

### గానుగుపాడు సొసైటీ చైర్మన్ చందర్ రావు



*చంద్రుగొండ ప్రభాతవార్త*

రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని గానుగుపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు అన్నారు. మంగళవారం సొసైటీ పరిధిలోని తిప్పనపల్లి, తుంగారం, గ్రామాల్లో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యత ప్రమాణాలు, తేమశాతం, పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, రామిశెట్టి సరళ, రాజబోయిన నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ మోతి, సొసైటీ సీఈవో లంక నరసింహారావు, సెంటర్ ఇన్చార్జ్ నరేష్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

*చంద్రుగొండ ప్రభాతవార్త*



మండలంలోని రావికంపాడు గ్రామంలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రావికంపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి గుమ్మ గోపి 24 సంవత్సరాలు తన ఇంట్లో ప్రమాదవశాత్తు సర్వీస్ వైరు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడకక్కడే మృతి చెందినాడు మృతుడికి భార్య అశ్విని. ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈ మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం , అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని టేకులపల్లి మండలం బొమ్మనపల్లిలో బేతంపుడి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. చంద్రు తండా, శంభుని గూడెం, కొత్త తండా జి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.... దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి రైతు కష్టపడి పండించిన పంటను మంచి రేటుకు అమ్ముకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతు సంక్షేమ ముఖ్యమని తెలిపారు. అనంతరం టేకులపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఏలూరి కోటేశ్వరరావు, ఇస్లావత్ రెడ్యానాయక్, పోశాలు, ఈది గణేష్, బుర్ర ధర్మయ్య గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వైరా ఎమ్మెల్యే నివాళి

*కారేపల్లి: నవంబర్ 26 ప్రభాతవార్త*

రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ తో కలిసి కారేపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆనాడే బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు. అంబేద్కర్ ఆశించినట్టే సమ సమాజ స్థాపన కోసం నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వాటిని నిరాటంకంగా అమలు చేస్తుందన్నారు.అదే విధంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ మనియార్,బాణోత్ రామ్మూర్తి,గుగులోత్ భీముడు, మేదరి టోనీ, గోపాల్ నాయక్,ఎండీ హనీఫ్,పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో రాజ్యాంగం కీలకపాత్ర

*కారేపల్లి,నవంబర్ 26 ప్రభాతవార్త*

పేదల జీవన విధానం మెరుగుపరిచేందుకే రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి అన్నారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక వేడుకలు జరిపారు.కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి ఆధ్వర్యంలో కళాశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కోడలు మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ కుమారి మాట్లాడుతూ.. రాజ్యాంగం సమాజానికి మూల స్తంభం లాంటిదని,భారతదేశంలో ఎన్నో మతాలు,కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు.

అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి ఈ సందర్భంగా ఘన నివాలులు తెలిపారు.మెరుగైన సమాజాన్ని చూడాలంటే ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మనియార్ జన్మదిన వేడుకలు

*కారేపల్లి: నవంబర్ 26 ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ మనియార్ జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, స్వీట్స్ పంచారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆటు పోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొని, సురేందర్ మనియార్ ఎలాంటి ప్రలోభాలకు తలవగ్గకుండా, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్నారన్నారు. పార్టీలో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్, షేక్ షఫీ,తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలున్నా మహిళలపై ఆగని హింస

### సత్వర న్యాయంతోనే బాధితులకు ఊరట ఐద్వా

*కారేపల్లి : నవంబర్ 26 ప్రభాతవార్త*

దేశంలో మహిళ రక్షణకు పాలకులు ఎన్ని చట్టాలు చేస్తున్న వాటి అమలులో లోపాలతో హింస ఆగటం లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సదస్సును ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు, హత్యలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు హడావిడి చేస్తున్నాయని తర్వాత మహిళ రక్షణ గాలికి వదిలేస్తున్నాయన్నారు. మహిళలకు రక్షణగా చట్టాలున్నా వాటి అమలులో జాప్యంతో హింస పెరగటానికి కారణమవుతుందన్నారు. సత్వర న్యాయంతో మానవ మృగాలలో భయం తో పాటు, బాధితులకు ఊరట కల్గుతుందన్నారు. మహిళలు ఇంకా రెండో తరగతి పౌరులుగానే పరిగణించబడుతున్నారని దీనికి మహిళలో ఐక్యత లోపమే కారణమన్నారు. జనాభాలో సగం భాగం మహిళలు ఉన్నా చట్టసభలలో సమ ప్రాధాన్యత లభించటం లేదన్నారు. మహిళ చైతన్యంతోనే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, ఆదిశగా విద్యావంతులైన మహిళలు, యువతులు ఆలోచించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, కవిత, ఐద్వా నాయకురాళ్లు స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు....

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

*ఖమ్మం, నవంబర్ 27 ప్రభాత వార్త :*



జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### - కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి

*కలెక్టరేట్, - ప్రభాతవార్త:*






ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు, సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు, మహబూబ్ నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు, ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావలసి ఉన్నది అనే నివేదికలు అందజేయాలన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేసే విధంగా తగినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ధాన్యానికి త్వరితగతిన ట్యాగింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్ ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. ఒకేసారి ధాన్యం అధిక మొత్తంలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించు రైతుల పండుగను విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ మరియు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారులు రుక్మిణి, త్రినాధ్ బాబు, మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్,జిసిసి డిఎం కే. సమ్మయ్య మరియు జిసిసి మేనేజర్ కే. పాపారావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:*





రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండలంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట పట్టణ సమీప పేరాయిగూడెంలో సిసి రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రంలో కాంపౌడ్ వాల్ పనులను ఎమ్మెల్యే జారె కొబ్బరి కాయ కొటి ప్రారంభించారు. అనంతరం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రూ.38కోట్ల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు జారె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.



*ఇల్లందు, నవంబర్ 26, ప్రభాతవార్త:*

మండలంలోని సుదిమల్ల గ్రామ పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, మాణిక్యారం పంచాయతీలోని మర్రిగూడెం వద్ద 25 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీనవర్గాల పార్టీ అన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సైదులు, మండల రాము, రాంబాబు, కిన్నెర నర్సయ్య, సురేందర్, కృష్ణ ప్రసాద్, పద్మ, శారద, భార్గవ్, చెన్నూరు కృష్ణ, ఆరెం కిరణ్, తాటి భిక్షం, వెంకటమ్మ, మూతి కృష్ణ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం



*కల్లూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిన్నారులతో కలిసి మానవహారంలో పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో యర్రబోయినపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల చిన్నారులతో కలిసి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఆర్డిఓ, ఎంపిడిఓ, సిడిపిఓ, డిఈ, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన

*కల్లూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*

రూ. 1 కోటి 50 లక్షల ఈజీఎస్ నిధులతో కల్లూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపనలు చేశారు. కొత్త యర్రబోయినపల్లి గ్రామంలో రూ.18 లక్షల ఈజీఎస్ ప్రభుత్వ నిధులతో నూతన అంగన్‌వాడీ భవనంకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు మండలంలో 10 క్యాటిల్ షెడ్స్, 31 నర్సరీలు, 10 నాడేపు కంపోస్ట్‌లు, గల్లి కంట్రోల్ వర్క్‌లు, 2 డ్రిప్ హార్టికల్చర్ 5 ఎకరాలు, 10 గ్రావెల్ రోడ్స్ 4కిమీ, జిపి బిల్డింగ్ 1, స్కూల్ టాయిలెట్లు 1, సీసీ రోడ్లు 1 కి.మీ, ఆజోలా కనస్ట్రక్షన్ 20, పౌల్ట్రీ షెడ్ 1, ల్యాండ్ డెవలప్‌మెంట్ 15 ఎకరాలు, పెర్క్యులేషన్ 1 మొత్తం 130 పనులు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ప్రభుత్వ అధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకోదండ రామాలయంలో ఉత్పన ఏకాదశి పూజలు

వైరా, నవంబర్26,ప్రభాతవార్త:

వైరా శ్రీకోదండరామ స్వామి దేవాలయంలో ఉత్పన్న ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున భక్తులు పూజలు నిర్వహించి శ్రీమహావిష్ణువు యొక్క రూపంలో ఉన్న శ్రీరాముని దర్శించుకొని వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం కోదండ రామాలయంలో మహిళలచే విష్ణు సహస్రనామం నిర్వహించారు. ఆలయ పూజారి ఉత్పన్న ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. కార్తీక పూర్ణిమ తర్వాత వచ్చే కృష్ణపక్ష ఏకాదశిని ఈ ఉత్పన్న ఏకాదశి, శ్రీమహావిష్ణువు యొక్క శక్తి స్వరూపములను తెలిపే ఏకాదశుల్లో ఇది చాలా ప్రత్యేకమైంది. ముర అనబడే రాక్షసుడిని శ్రీమహావిష్ణువు సంహరించే సందర్భంలో ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి రాక్షసుడైన మురను సంహరించింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని నామధేయం చేశాడు. సప్త మాతృకలలో ఒక స్వరూపమైన వైష్ణవిదేవి విష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి స్వరూపములలో ఒకటి. అందువల్ల ఉత్పన్న ఏకాదశిని ఏకాదశి తిథి యొక్క జయంతిగా భావిస్తారు. ఈ రోజు ఉపవాసం తప్పనిసరిగా చేయవలెను. ఉత్పన్న



ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారి పాపములు హరించబడతాయి. ముర అంటే తామసిక, రాజసిక, అరిషడ్వర్గాలకు ప్రతీక. ఈ రోజు ఉపవాసం ఉండి శ్రీమహావిష్ణువును పూజించిన వారి ఆ మురను జయించి మిగతా 23 ఏకాదశుల్లో ఉపవాసం చేసిన ఫలితం కలిగి వైకుంఠ ప్రాప్తి పొందగలరు. వితంతువులు కాని ఈ రోజు ఉపవాసము ఆచరించిన యెడల విముక్తిని పొందగలరు. ఉత్పన్న ఏకాదశి యొక్క ప్రాముఖ్యత ఉత్పన్న ఏకాదశి యొక్క గొప్పతనాన్ని శ్రీకృష్ణుడు, యుధిష్టిర రాజు మధ్య సంభాషణ రూపంలో భవవ్యోత్తర పురాణం వంటి వివిధ హిందూ గ్రంధాల్లో వర్ణించారు. సంక్రాంతి వంటి పవిత్ర రోజుల్లో విరాళాలు



ఇవ్వడం లేదా హిందూ తీర్థయాత్రల్లో పవిత్ర స్నానం చేయడం వంటివి ఉత్పన్న ఏకాదశి యొక్క ప్రాముఖ్యత ఉత్పన్న ఏకాదశి అతని, ఆమె పాపాల నుండి విముక్తి పొందాడని, చివరికి మోక్షాన్ని పొందుతారని భావిస్తారు. మరణం తర్వాత వైకుంఠం విష్ణువు నివాసానికి నేరుగా తీసుకెళతారు. 1000 ఆవులను దాతృత్వంగా దానం చేయడం కంటే ఉత్పన్న ఏకాదశి మహిమ ఇంకా ఎక్కువ అని నమ్ముతారు. ఉత్పన్న ఏకాదశి మహిమ ఇంకా ఎక్కువ అని నమ్ముతారు. ఉత్పన్న ఏకాదశిలో ఉపవాసం హిందూ మతం యొక్క మూడు ప్రధాన దేవతలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ఉపవాసానికి సమానం. అందువలన హిందూ భక్తులు ఉత్పన్న ఏకాదశి వ్రతాన్ని పూర్తి అంకితభావంతో, ఉత్సాహంగా పాటిస్తారు.

# ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి

కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలంలోని జాస్తిపల్లి గ్రామంలో 1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణాలకు,కొత్తలింగాలలో కోళ్ల ఫారంకు, పొన్నెకల్లులో రూ.12లక్షల నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడి భవనానికి ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని రాష్ట్రాన్ని దివాలా తీయించారని



ఆరోపించారు.అలాంటి వారిని ప్రజలు నమ్మట్లేదని తెలుసుకొని ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు పూటకో మాట మాట్లాడుతున్నారని వారి మాటలను రాష్ట్ర ప్రజానీకం నమ్మే పరిస్థితి ల ేదని అన్నారు.ఇప్పటికైనా తమ తప్పు తెలుసుకొని బిఆర్ఎస్ నాయకత్వం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అగ్రికల్చర్ కమిషన్ కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,టిడిపి జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై బి.సాయి కుమార్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, దేవండ్ల రామకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఉప్పలపాటి శ్రీనివాసరావు పలు శాఖల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## లగచర్ల గిరిజన లంబాడీల భూముల జోలికి వస్తే సహించేది లేదు

కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:



లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో రాజభవన్ ముట్టడి, చలో కొడంగల్ లగచర్ల విషయంలో గిరిజన భూములు జోలికి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీ పేరుతో భూములను లాక్కుంటున్నా విషయం పై రాష్ట్ర కమిటీ ఎల్ హెచ్ పిఎస్ పిలుపులో భాగంగా మహాధర్నా ముట్టడి కార్యక్రమానికి కామేపల్లి మండలం నుండి వివిధ సంఘాల నాయకులు,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్, ఎల్ హెచ్ పిఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, భరత్ నాయక్, అజ్మీర మాన్ సింగ్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బోడ మంగ్యాజి నాయక్, గుగులోతు రాందాస్ మరికొందరు, రాజ్ భవన్ మహా ముట్టడి ధర్నా కార్యక్రమాలకు వెళ్తున్నరని సోమవారం తెలుసుకున్న కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గిరిజనుల భూములు జోలికి రావద్దని, రాష్ట్రంలో జైల్లో ఉన్న గిరిజనులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేచేశారు.నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు పేర్కొన్నారు.

## రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

ప్రభుత్వం సబ్సిడీ పై అందించే రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.మంగళవారం కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ప్రజా పాలన విజయోత్సవాలు 2024 ను పురస్కరించుకుని పౌల్ట్రీ ( నాటుకోళ్ల షెడ్ ) కు ఎమ్మెల్యే కనకయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి,ఎంపిడివో జి.రవీందర్,తహసీల్దార్ సీహెచ్ సుధాకర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం కట్టా సురేందర్ బాబు, ఏపీఎం అద్దంకి శ్రీరాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, నాయకులు బొందల వెంకటేశ్వర్లు, తోటకూరి శ్రీనివాసరావు, ఇట్టా శ్రీనివాస్,రాయల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన డిఎఫ్ఓ



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ అధికారి మంగళవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించారు. అశ్వారావుపేట రేంజ్ పరిధిలో జరుగుతున్న అటవీ అభివృద్ధి పనులను, అశ్వారావుపేట నర్సరీని సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అటవీ రక్షణ, అభవీ అభివృద్దే ప్రధమ ధ్యేయమని తెలిపారు. రేంజ్ అధికారులు అటవీ ప్రాంతంలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. అటవీ భూమి, కలప ఆక్రమణకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ్ ఎఫ్‌డిఓతో పాటు రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## నేత్రదానం

వైరా, నవంబర్26,ప్రభాతవార్త:




వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నివాసం ఉంటున్న ఎలగందుల కోటేశ్వరరావు సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వైరా లయన్స్‌క్లబ్ సభ్యుల ప్రోత్సాహంతో వారు అంగీకరించారు. దీంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రనిధి వైద్యులు కోటేశ్వరరావు నేత్రాలను సేకరించారు. నేత్రదానం అంగీకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు మహా అన్నదానం



కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నివాస గృహంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని, కులమతాలకతీతంగా అందరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా అన్నదానం నిర్వహించాలని ఆయన అన్నారు.అనంతరం మండల పరిధిలోని స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు జక్కంపూడి ఉపేంద్ర స్వామి, మొండ్రు పుల్లయ్య స్వామి, ధనియాకుల హన్మంతరావు స్వామి, తొండల ముత్తయ్య స్వామి, బొమ్మగాని నాగేంద్రబాబు స్వామి, మేకల మహేష్‌బాబు స్వామి, బి.నాగరాజు స్వామి, బి.శేఖర్ స్వామి, తిరుమలరావు స్వామి, ఎల్లయ్య స్వామి, అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, యువజన సంఘం నాయకులు చిత్తూరు సింహాద్రి యాదవ్,సత్తి వెంకన్న యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, గ్రామ పెద్దలు అంబడిపూడి వెంకటేశ్వర్లు, బానోతు నర్సింహా నాయక్, ధరావత్ లాలు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకపోతుల మహేష్ గౌడ్, ఎస్‌కె ఫత్తే మహ్మద్, అంబడిపూడి సత్యనారాయణ, చల్ల మల్లయ్య, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కోదాడ నవంబర్ 26 ప్రభాతవార్త

రాజ్యాంగ రచన పూర్తి అయి 75 సంవత్సరాలు ఆయన సందర్భంగా పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పలు పార్టీల ఆధ్వర్యం లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు..

**న్యాయవాదుల ఆధ్వర్యంలో.....**దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకొని సమాజంలో బాధ్యతగల పౌరులుగా మెలగాలని కోదాడ ప్రిన్సిపల్ అండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య కోరారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం కోర్టులో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నాయని అందువల్లే రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా అందరికీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. న్యాయ వ్యవస్థ పూర్తిగా రాజ్యాంగం పైన ఆధారపడి నడుస్తున్నదని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి లోబడి జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరు సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ఆర్ కె మూర్తి, గట్ల నరసింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, హనుమంత రాజు, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, కార్యవర్గం హేమలత, దొడ్డ శ్రీధర్, సామా నవీన్, నాగుల్ పాషా, సీనియర్ న్యాయవాదులు వేజెర్ల రంగారావు, సాధు శరత్ బాబు, ఎం వి ఎస్ శాస్త్రి, తాటి మురళి, ఉయ్యాల నరసయ్య, జానీ పాషా, రాంబాయి, పలువురు జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**కోదాడ పట్టణ బి



ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు పైడిమరి సత్తిబాబు,పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు స్థానిక నాయకులతో కలిసి కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కెల్లా భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తు ప్రజల పాలిట శాపంగా మారాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లను విమర్శించారు. రాజ్యాంగం ద్వారానే పౌరులందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన



కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డీ.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్ , చీమ శ్రీనివాసరావు, చలిగంటి వెంకట్, నరమనేని శ్రీను, షేక్ ఆరీఫ్, కర్ల నరసయ్య గొర్రె రాజేష్, షేక్ జానీ, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో.....**స్థానిక మసీద్ చౌరస్తాలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన నడవడానికి ముఖ్య కారణం బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత , సృష్టికర్త , అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్అని, ప్రపంచంలోనీ దేశాలన్నిటికీ ఆదర్శం మన భారతదేశమని, ఇంతటి గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సిద్ధాంతా లను, ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని కొనసాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ పడిశాల రఘు ఏపూరి సత్యరాజు మాదిగ జలంధర్ భగత్ , ఎస్ కే మోలానా, నేలమర్రి శ్రీకాంత్ మాదిగ , సోమపంగు నరేష్ మాదిగ , సోమ పంగు అఖిల్ మాదిగ , రాయల తరుణ్ మాదిగ , యాతాకుల రంజిత్ మాదిగలు పాల్గొన్నారు.

# మన రాజ్యాంగమే మనకు రక్ష




కోదాడ నవంబర్ 26 ప్రభాతవార్త:

మన రాజ్యాంగమే మనకు రక్ష అని రాజ్యాంగ విలువలను కాపాడాలని కోదాడ మండల విద్యశాఖాధికారి సలీంషరీఫ్ అన్నారు. మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం 75 వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మాట్లాడారు. దేశంలో జాతిని ఒకటిగా నిలిపి సామాన్యులకు రక్షణగా నిలబడి సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయ ఫలాలను అందించిన భారత రాజ్యాంగం విలువలను కాపాడవలసిన బాధ్యత నేటితరం విద్యార్థులు, యువకులపై ఉందన్నారు. విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల చేత మానవహారంగా నవంబర్ 26 ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




**కేఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో......** భారత రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అభివృద్ధిలో ముందుకు నడవాలని కె ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు అన్నారు. కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ఉత్తమమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రపంచ దేశాల్లో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమే అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలను తెలుసుకొని వాటిని పాటిస్తూ విద్యార్థులందరూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ జి సైదులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిర్మల కుమారి, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎన్ .సైదమ్మ, ఎస్.ఎం. రఫీ, జి ఎల్ ఎన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఎం. సి. కోటి రెడ్డి.

**నిడమనూరు నవంబరు26 ప్రభాతవార్త** నిడమనూరు మండలంలో సురపల్లి గ్రామంలో పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను చేసుకోవాలని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ రామారావు, మాజీ సర్పంచ్ సంకురి రాంబాబు, సర్పంచుల అధ్యక్షులు పోలె డేవిడ్, రాఘవరావు డైరెక్టర్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

### -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చర్ల, ప్రభాతవార్త :



బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విధానాడాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. సామాన్యులకు ఆర్థిక భారాలు మోపుతూ పెట్టుబడిదారులు కార్పొరేటి కరణ చేస్తూ బడా వ్యాపార సంస్థలకు రాయితీలు ఇస్తూ చిన్న సంస్థలను మూతపడేలా చేస్తున్నాయని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం చేస్తూ చేస్తున్నాయని, బొగ్గు వేలం ప్రక్రియను తీసుకొస్తున్నదని కార్మికుల హక్కులతో కాపాడుకున్న 29 కార్మిక చట్టాలను విభజిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ అవుట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అటవీ హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలని అటవీ మైనింగ్ చట్టాలను సవరణ నిబంధనలను ఉపసంహరించుకోవాలని పని భద్రత కల్పించాలని, ఇలా అనేక కార్మిక హక్కులు చట్టాలను రైతులు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలాజీ, ఐద్వా నాయకురాలు సమ్మక్క, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సారోను, గిరిజన సంఘం నాయకులు వరలక్ష్మి, నాగమణి, చిట్టిబాబు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్కు వినతిపత్రం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్ మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. విద్య, వైద్యం, ఉపాధి భూమి, ఇల్లు, తదితర అంశాలపై తహసిల్దార్ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని, ఈ సందర్భంగా వారు తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ జిలకర చంటి, రామ్కరణ్, రాజు, మహేష్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాన్ని పరిశీలించిన తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆ వసతి గృహంలో నెలకొని ఉన్న సమస్యలను వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను గుర్తించారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి వార్డెన్కు తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, దుమ్ముగూడెం మండలం పర్ణశాలలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వ్యాసచరణ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించిన డా.బీ.ఆర్.అంబేద్కర్ గురించి విద్యార్థులకు ఇంచార్జ్ హెచ్.ఎం ఏ.జే.ప్రభాకర్ విద్యార్థులకు వివరించారు. వ్యాసచరణ, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

బూర్గం పహాడ్ ,నవంబర్ 26,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ చీన్యా అధ్యక్షతన మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారని దీనినే సంవిధన్ దివాస్ అని దీనిని జాతీయ చట్ట దినోత్సవ అని కూడా అంటారని ఆయన వివరించారు.1949 నవంబర్ 26న భారత దేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది.భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది.ఆ తరువాత 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. నవంబర్ 19 2015 కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగందినోత్సవం గా గెజిట్ ప్రకటిస్తూ రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ వచ్చింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2017 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపక దగ్గర డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయివేస్తూ ఈ ప్రకటన చేశారని పేర్కొన్నారు.సిమెంట్ బెంచీల వితర తోట మల్ల బాలమ్మ జ్ఞాపకార్థం భద్రాచలం మదర్ తెరిసా విద్యాసంస్థలు చైర్మన్ తోటవల్ల బిక్షం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 వేల విలువ గల ఐదు సిమెంట్ బెంచీలను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారికి కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా, కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ముక్కంటి ,నరేష్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివుని కళ్యాణం

బూర్గంపహాడ్ ,నవంబర్ 26,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక సినిమా హాల్ రోడ్ లో పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం శివుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, శివుని అభిషేకం అనంతరం శివ కళ్యాణం కనుల పండుగ సాగింది. స్వామివారిని పెళ్ళికొడుకు గా అమ్మవారిని పెళ్లికూతురుగా సాంప్రదాయ దుస్తులతో అలంకరించి, డోలు సన్నాయి, మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల చె భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ, కళ్యాణ్, విజయ్, యోగనంద రెడ్డి, హనుమంతు, రవికిరణ్, గోవర్ధన్, ప్రమీల, భవానీ, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ,నవంబర్ 26,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా మహాత్మా



గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గొంది సాంబిరెడ్డి గృహంలో 80 వేల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న గేదెల షెడ్డు కి మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం వందరోజుల పనులను వందకి వంద రోజులు పూర్తి చేసిన మడకం వీరయ్య ని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం సోంపల్లి గ్రామంలో సుమారు ఆరు లక్షల 5 వేల వ్యయంతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు భూమి పూజ చేశారు అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన వారిని శాలువాతోఘనంగాసన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. రైతులకు అధిక దిగుబడినిచ్చే మనకు తోట సాగు పై దృష్టి సారించాలని తద్వారా ఎక్కువ లాభాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీ ఓ సునీల్ శర్మ, ఏపీవో విజయలక్ష్మి ,బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గపూడి కృష్ణా రెడ్డి , మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి బాదం రమేష్ రెడ్డి , నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి , తాళ్లూరి చక్రవర్తి , చిప్ప రాజు పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



బూర్గం పహాడ్ ,నంబర్ 26,ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో జమలారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రతిజ్ఞ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటారు దీనినే సంవి ధన్ దివాస్ అని కూడా అంటారని వివరించారు. దీనిని జాతీయ చట్ట దినోత్సవ అని కూడా అంటారు.1949 నవంబర్ 26న భారత దేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది.భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించిందని తెలియజేశారు.ఆ తరువాత 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు. నవంబర్ 19 2015 కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగందినోత్సవం గా గెజిట్ ప్రకటిస్తూ రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2017 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపక దగ్గర డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయివేస్తూ ఈ ప్రకటన చేశారని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజు ,సూపరిండెంట్ రవీందర్ బాబు ,యు డి సి రఘు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మానుకోటకు కేటీఆర్ రావడం సిగ్గుచేటు

చిన్నగూడూరు,నవంబర్26,ప్రభాతవార్త

లగచర్లలో జరిగిన ఘటనకు మానుకోటలో కేటీఆర్ ధర్నా నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులను పట్టించుకోకుండా గాలికి ఒదిలేసి ఇప్పుడు గిరిజనుల కోసం ధర్నాలకు దిగడం ఎంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానానిను బిఆర్ఎస్ నాయకులు కొల్లగొట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆవుల బిక్షం, పట్ల రవికిరణ్, జీవన్, రమేష్, యాకన్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఎంపిడివో

చిన్నగూడూరు,నవంబర్26,ప్రభాతవార్త

రాజ్యాగం దినోత్సవం సందర్భంగా పగిడిపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల్లో పనిదినాలు చేసిన, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించిన కార్మికులకు మంగళవారం చిన్నగూడూరు మండల అధికారి రామారావు సన్మానించారు. అదేవిధంగా గుండంరాజుపల్లి పాఠశాలలో వర్షపు నీటిని సంరక్షించేందుకు సంబందించిన పనిని ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని పలు ఉపాధి పనులను వివిధ గ్రామా ప్రంచాయతీలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటు హాక్కు వజ్రాయుధంతో సమానం

నెల్లికుదురు,నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రతి పౌరునికి రాజ్యంగం కల్పించిన హాక్కు ఓటు వజ్రాయుధంతో సమానమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డీనేటర్ మర్సకట్ల అనీల్ కుమార్ అన్నారు.మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 75వ రాజ్యంగ దినొత్సవం వేడుకల్లో బాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.అనంతరం పలువురు ఉపన్యసించడంతోపాటు అంబేద్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు కవిరాజ్, నాగేశ్వర్‌రావు, రామ్మూర్తి, సుధాకర్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,బాబు,యాకన్నతోపాటు అద్యాపకేతర బృందం లక్ష్మన్,సైదా,గౌరి శంకర్,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## నియోజక వర్గాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దుతా :

### ప్రభుత్వ విఫ్,ఎమ్మెల్యే

నర్సింహులపేట,నవంబర్ 26, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజక వర్గాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని వంతడుపల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్దాపన చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూ.44.85లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను దశలవారిగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు,పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము,తహశీల్దార్ నాగరాజు,ఎంపిఓ కిన్నెర యాకయ్య,మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,జిల్లా కార్యదర్శి లింగారెడ్డి,మండల అద్యక్షులు జినుకల రమేష్,పిఏసిఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజినీకాంత్,ఎస్టీసెల్ మండల అద్యక్షులు దస్రునాయక్,గ్రామశాఖ అద్యక్షులు రామకృష్ణలతోపాటు పలువురు పాల్గొన్నారు.